నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 10, జనవరి 2024
16 పేజీలు



## ప్రభుత్వ దావఖానలో ప్రసవాలు పెరిగేలా
# అధికారులు చర్యలు తీసుకోవాలి
### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



16లో...

- ఈనెల 31తో ముగియనున్న సర్పంచ్‌ల పదవీ కాలం
- ఎన్నికల నిర్వహణకు ఈసీ రెడీ.. సిద్ధంగాలేని సర్కారు
- ఆరు గ్యాంటీలపై ఫోకస్ చేసిన ప్రభుత్వం
- లోక్‌సభ ఎన్నికలలోపే వాటిని అమలు చేసే యోచన

## పంచాయతీ ఎన్నికలు
# లేనట్లేనా..?




ప్రభాతవార్త, నల్గొండ : రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశాలు కనిపించడం లేదు. గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు ఈ నెల 31తో ముగియనుంది. మరో 21 రోజుల్లో ప్రస్తుత పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియనుండడంతో ఈలోపు ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నిలక నిర్వహణపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించపోవడంతో కేత్రస్థాయిలోనూ కసరత్తు మందుకు సాగడం లేదు, ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఆదేశాలు జారీ చేసినా నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహణ సాధ్యమయ్యే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. 2వ పేజీలో...



### నియోజకవర్గానికి రూ. 10 కోట్లు
# అభివృద్ధి నిధులు

**అర్హుల గుర్తింపుకు ఇంటింటి సర్వే**

**ఏకగ్రీవ పంచాయితీలకు నజరానా ఇవ్వాలంటున్న సర్పంచ్‌లు**

ప్రభాతవార్త, సూర్యాపేట : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. నియోజకవర్గాలకు అభివృద్ధి నిధులను కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కొంత కాలంగా నియోజకవర్గాలకు అభివృద్ధి నిధులు కేటాయించకపోవడంతో పనులు చేపట్టడం ఇబ్బందిగా మారింది. కొత్తగా భాద్యతలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపుతో ఒక్కొక్క నియోజకవర్గానికి రూ. 10 కోట్లు అభివృద్ధి నిధులు కేటాయించాలని నిర్ణయించింది. హైద్రాబాద్‌లో పలు జిల్లాల మంత్రులు, ఎమ్మెల్మేలతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివృద్ధి నిధుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వడంతో ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

2వ పేజీలో...

## కన్న పిల్లలకు కూడా సమయం ఇవ్వకుండా ప్రజలతో ఉన్నా



- ఏ పార్టీ కార్యకర్తలతో కక్ష సాధింపు చర్యలు చేయలే
- కేసీఆర్‌తో పనిచేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిచుకుందాం
- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి
- వంగపల్లిలో బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం

16లో...

## కళ్యాణి లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



16లో...

## సీఎంఆర్ రైస్ గడువులోగా అందించాలి




16లో...

# నియోజకవర్గానికి రూ. 10 కోట్లు అభివృద్ధి నిధులు

మొదటి పేజీ తరువాయి

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యేలను సన్నద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ఎన్నికల్లో సానుకూల ఫలితాలు వచ్చే అవకాశాలు లేకపోలేదని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేపడితే తప్ప ప్రజలు కూడా హర్షించే పరిస్థితి లేదు. నిలిచిపోయిన అభివృద్ధి పనులు సైతం ముందుకు తీసుకెళ్లడంలో ఎమ్మెల్యేలు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో నియోజకవర్గ అభివృద్ధి నిధుల కేటాయింపు తప్పనిసరి. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది. ప్రజాపాలనలో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. హామీల అమలు, విధి విధానాలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అధ్యక్షతన సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. అర్హులందరికీ గ్యారంటీ పథకాలు అందేలా ఇంటింటి సర్వే చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ధరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి అవగానే సర్వే ప్రారంభం కానుంది. ఆధార్, రేషన్ కార్డులు కంప్యూటరైజ్ చేసి అర్హులైన లబ్దిదారులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆన్‌లైన్ నమోదు పూర్తి అవగానే అర్హుల లిస్టు ఆయా గ్రామాల్లో వెల్లడించనున్నారు. ఇంటింటి సర్వేలో ఎవరు అర్హుల్లో గుర్తించనున్నారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా సెగ్రిగేషన్ షెడ్లు, స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు నిర్మించారు. అంతే కాకుండా మరికొన్ని అభివృద్ధి పనులు కూడా చేపట్టారు. సంవత్సరన్నర కాలంగా బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు తెచ్చి పనులు పూర్తిగావించారు. రోజు రోజుకు వడ్డీ పెరుగుతుంది. బకాయిపడిన బిల్లుల విషయమై కొత్త ప్రభుత ్వం దృష్టికి తీసుకెళ్లారు. బిల్లుల మంజూరుకు ఎదురుచూస్తున్నారు. ఫిబ్రవరి 1తో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుంది. పదవీ కాలం రోజుల్లో పడినది. మరో ఆరు మాసాలు పదవీ కాలం పొడిగించాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు. లేని పక్షంలో చేపట్టిన పనుల బిల్లుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సర్పంచ్‌ల పదవీ కాలం ముగియగానే ప్రత్యేక అధికారులను నియమిస్తుందా? లేక పదవీ కాలం పొడిగిస్తుందా వేచి చూడాలి. గ్రామాల్లో లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్‌లు బిల్లులు రాక నెలల తరబడి ఎదురు చూస్తున్నందున ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నారు. అదే విధంగా 2019లో గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగాయి. పలు గ్రామపంచాయితీల సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత ప్రభుత్వం ఏకగ్రీవమైన ఒక్కొక్క గ్రామపంచాయితీకి రూ. 5 లక్షలు నజరానా ఇస్తామని ప్రకటించింది. పదవీ కాలం ముగియవస్తున్నప్పటికీ నేటికీ మంజూరు చేయలేదు. ఎంతో మంది ఏకగ్రీవమైన సర్పంచ్‌లు గత ప్రభుత్వానికి విన్నవించారు. అయినప్పటికీ స్పందన కొరవడింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఏకగ్రీవ నజరానా విషయమై విన్నవించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టినందున నజరానా కింద రూ. 5 లక్షల చొప్పున విడుదల చేయాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు. ఇంకా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గానికి రూ.10 కోట్లు అభివృద్ధి నిధులు కేటాయిస్తామని నిర్ణయించిన నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు సైతం మంజూరు చేసి ఆదుకోవాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలి



కలెక్టర్ హనుమంతు కే.జెండగే

అడ్డగూడూరు ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయ హస్తం ఐదు గ్యారెంటీ పథకాల దరఖాస్తులను తప్పులు లేకుండా ఆన్లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రజాపాలన దరఖాస్తు ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్లో తప్పులు దొర్లకుండా చూడాలని, గడువులోగా దరఖాస్తుదారుల వివరాలు ఆన్లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఏఏ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారో అట్టి వివరాలు నమోదు అనంతరం దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నట్టా.. లేనట్టా..?

మొదటి పేజీ తరువాయి

జనవరి 31తో పంచాయతీ పాలన ముగుస్తుడడంతో త్వరలో తిరిగి ఎన్నికలు నిర్వహిస్తారని ఆశావహులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో కోలాహలం ఉండబోతుంది. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు గతంలో మాదిరిగానే మూడు దఫాలుగా నిర్వహించనున్నారు. వరంగల్ జిల్లాలో 323 గ్రామ పంచాయతీలు,2816 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.

**కాంగ్రెస్ జోరు..**

ఇటీవల జరిగిన ఎన్నికల్లో జిల్లాలోని మూడు అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేసి జోరుమీద ఉంది. 2018 ఎన్నికల్లో వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజవర్గాలను కైవసం చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఈ ఎనికల్లో ఘోర పరాజయం పాలైంది. మంచి ఊపుమీద ఉన్న కాంగ్రెస్ ఈసారి పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి సత్తచాటాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవాన్ని ఎదుర్కొన్న తాజా మాజీ ఎమ్మెల్యేలకు స్థానిక సంస్థల ఎన్నికలు పెద్ద సంకట్టాన్ని తెచ్చిపెట్టబోతున్నాయి.

**లోకసభ ఎన్నికల తర్వాతే..**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు, లోక్‌సభ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని తెలుస్తోంది. ఈ సమయంలో పంచాయతీ ఎన్నికలకు పోతే నెల రోజుల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. దీంతో ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు సాధ్యం కాదు. ఈ విషయంలో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తుంది. అలాగే ఈ సారి రాష్ట్రంలో ఎక్కువ లోక్‌సభ సీట్లు సాధించాలన్న పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం..ఈ లోపే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి అదే ఊపుతో పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ఉందని తెలుస్తోంది.

# మహిళలు జీవనోపాదులను పెంపొందించాలి

## డిఆర్డిఏ-సెర్ప్ ఏపిడీ గొట్టే శ్రీనివాస్

ఐనవోలు,(వర్ధన్నపేట)ప్రభాతవార్త



మహిళలు ఆదాయ అభివృద్ధి కార్యక్ర మాలపై ప్రత్యేక దృష్టి సారించి జీవనోపాదులు పెంపొం దించుటకు కృషి చేయా లని డిఆర్డిఏ-సెర్ప్ ఏపిడీ గొట్టే శ్రీనివాస్ సూచిం చారు. మంగళవారం మండల కేం ద్రంలో గల పేదరిక నిరూ ్మలన సంస్థ మండల కార్యాల యంలో వివిధ గ్రామాల గ్రామైక్య సంఘాల ప్రతి నిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.బ్యాంకు లింకేజీ,స్త్రీనిధి,గ్రామ ఐక్య సంఘాల ద్వారా అందించే సామాజిక పెట్టుబడి నిధులతో మహిళలు ఎస్వీఈపి, ఫామ్, నాన్ ఫామ్,విభాగాల కింద ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను నెలకొల్పి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.గ్రామ ఐక్య సంఘాల ప్రతి నిధులు బాధ్యతగా విధులను నిర్వర్తిస్తూ సిబ్బంది సలహాలు సూచనల మేరకు వివోఏల సమన్వయ సహకారంతో సంస్థలను బలోపేతం చేయుటకు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో వర్ధన్నపేట ఏబీఎన్ వీర్ల వేణు,సీసీలు గోలి కొమురయ్య, రమేష్,పెండ్లి సంపత్,సునావత్ స్వామి, సునీల్, ఎమ్మెస్ ప్రతినిధులు సమావేశ అధ్యక్షురాలు రజిత,శ్రావణి, పల్లవి, సునీత, ఎమ్మెస్ అసిస్టెంట్ రేవతి, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాను,బొంతల మౌనిక, లక్ష్మీ,అనిత,ముత్యం జ్యోతి,బొమ్మెర పూషమ్మ,సంధి పద్మ పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్లో రాణిస్తున్న పోలీస్ అధికారులు

ప్రభాతవార్త-బాలసముద్రం: రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో రాణిస్తున్న వరంగల్ పోలీస్ కమీషనరేట్‌కు చెందిన అదనపు డిసిపి పి.సంజీవ్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి యం.జితేందర్ రెడ్డిలను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందనలు తెలియజేశారు.ఈ నెల 5 నుండి 7వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన 9వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో వరంగల్ కమీషనరేట్ పోలీస్ అధికారులు సత్తాచాటారు.ఈ పోటీల్లో 55 సంవత్సరాల వయస్సు విభాగంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి



జితేందర్ రెడ్డి మిక్సిండ్ డబుల్స్‌లో గోల్డ్ మెడల్ సాధించగా,సింగల్స్ విభాగంలో రన్నరప్ నిలవడంతో పాటు డబుల్స్ విభాగంలో అదనపు డిసిపి సంజీవ్‌తో కల్సి ఆడిన డబుల్స్ విభాగంలో జరిగిన ఫైనల్స్‌లో రన్నరప్ నిలిచారు.ఈ పోటీల్లో ఒక గోల్డ్‌తో పాటు రెండు సిల్వర్ పతకాలను సాధించినందుకుగాను ఈ నెల త్వరం మార్చ్‌లో హరియాణాలోని పంచాకుల జిల్లాలో జరగబోయే జాతీయ స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలకు ఏసిపి జితేందర్ రెడ్డి ఎంపికైనాడు.ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ పోటీల్లో రాణించిన పోలీస్ అధికారులను పోలీస్ కమీషనర్ అభినందించడంతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని పతాకాలను సాధించడంతో పాటు నేటి తరం క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడతాయి

## కాంగ్రెస్ జిల్లా నాయకులు కోడం శివకృష్ణ

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని యువత క్రీడల్లో రాణించి నపుడే రాష్ట్రానికి ఎంతో గొప్పపేరు వస్తుందని, అలాగే మానసిక ఉల్లా సంతో చదువులో రాణిస్తారని వన్‌గ్రామ్ గోల్డ్ అధినేత, వరంగల్ 33వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు కోడెం శివకృష్ణ అన్నారు. రామ స్వామి ఆలయ ప్రాంగణంలో ఎండి.అక్తర్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న కెపిఎల్ 14 స్టేట్ లెవల్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరకాల వర్సెస్ దేవన్నపేట మ్యాచ్ని టాస్‌వేసి ప్రారం భించారు. ఈ సంద ర్భంగా కోడెం శివకృష్ణ మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందు తుంద న్నారు. యువత అదేపనిగా స్మార్ట్‌ఫోను మాయా జాలంలో పడకుండా ఉదయం, సాయంత్రం క్రీడల్లో పాల్గొని తగిన నైపుణ్యం సాధించాలన్నారు. ముఖ్యంగా యువతీ, యువ కులు చెడు మార్గంలో వెళ్లకుండా ఏదైనా క్రీడల్లో రాణిస్తే గుర్తింపుతో పాటు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో కూడా ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కత్తెరశాల శ్రీధర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌కు ఐనవోలు జాతర ఆహ్వానం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



సీఎం రేవంత్ రెడ్డి ని ఐనవోలు జాతరకు మంత్రి కొండ సురేఖతో కలిసి ఆహ్వా నించారు. వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు అంద జేశారు. ఆయనతో పాటు ఆలయ ఈవో నాగేశ్వరరావు, ప్రధాన అర్చకులు, హనుమ కొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటరెడ్డి, సీనియర్ న్యాయవాది నిమ్మని శేఖర్‌రావు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నైపుణ్యానికి పేదరికం అడ్డురాదు...

– జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు శ్వేత ఎంపిక

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 9:**

నైపుణ్యానికి పేదరికం అడ్డురాదని అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పరిశాల శ్వేత రుజువు చేసింది. శ్వేత నిరుపేద కుటుంబంలో జన్మించింది. శ్వేత చిన్నతనంలోనే రోడ్డు ప్రమాదంలో తండ్రి నాగరాజును కోల్పోయింది. తల్లి లక్ష్మి కూలి పని చేస్తూ కుటుంబా న్ని పోషిస్తుంది. శ్వేత తోడ ఒక చెల్లి, ఒక తమ్ముడు ఉన్నారు. వీరందరు వేరు వేరు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతున్నారు. శ్వేత కట్టంగూరు గురుకుల పాఠశాలలో చదువుకుటుంది. శ్వేత చిన్నతనం నుంచి చదువుతో పాటు క్రీడలపై కూడా అసక్తి చూపేది. శ్వేత అసక్తెని గమనించిన పాఠశాల పీడీ అమెను క్రికెట్ అటలో ప్రోత్సహించడంతో జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైంది.



జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు కొత్తపల్లి వాసి..

అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పరిశాల శ్వేత కట్టంగూర్‌లోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతుంది. ఈనెల 11 నుంచి 14వ వరకు గుజరాత్‌లోని అహ్మాబాధ్‌లో జరగనున్న 67వ జాతీయ స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ అండర్–19 విభాగంలో బాలికల చాంఫియన్ షిప్ జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైంది. కొత్తపల్లి గ్రామానికి చెందిన యువతి క్రీడల్లో జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఎంపీటీసీ వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్ ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పంగ లక్ష్మణ్‌యాదవ్, గ్రామస్థులు హర్షం వ్యకస్తం చేశారు.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టాలి: బీఎస్పీ

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 9:**

వచ్చే పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టారని బహుజన సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోలేపల్లి రాజేష్ అన్నారు. మంగళవారం హాలియాలోని బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అరు గ్యారెంటీల విషయంలో ప్రతి అర్హుడికి గ్యారెంటీలు అమలు అయ్యే విధంగా వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,



అగ్రకుల పేదలు బహుజన వాదాన్ని బలపరిచే విధంగా క్షేత్ర స్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షుడు బత్తుల ప్రసాద్, కార్యదర్శి కుక్కముడి ముత్యాలు, మహిళా కన్వీనర్ బైరాగి విజయ, శివనాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**గుర్రంపోడ్, జనవరి 09, ప్రభాతవార్త:**

వరంగల్, ఖమ్మం నల్లగొండ జిల్లా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్నందున మండలం లోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు కొత్త నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తై మూడేళ్లు నిండిన పట్టభద్రులు ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 6వ తేది వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందనితెలిపారు. డిగ్రీ సర్టిఫికేట్,ఆధార్‌కార్డు, ఓటర్‌ఐడికార్డు, పాస్ ఫోటోతో అన్‌లైన్‌లో దరఖాస్తు చేసి ఆ ఫామ్‌పై గెజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించి తహాశీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. పట్టభద్రులు



ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఉద్యోగాల, నిరుద్యోగుల సమస్యలపై నిజాయితీగా పోరాడే వారిని ఎన్నుకోవాలని కోరారు.

## విద్యార్దులకు దుస్తులు పంపిణి చేసిన సర్పంచు

**గరిడేపల్లి,జనవరి 9 ప్రభాతవార్త**

విద్యార్థులు మంచి విద్యనభ్యసించి నేటి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని లక్ష్మిపురం గ్రామసర్పంచు కు సుమ వెంకటమ్మశ్రీనివాసరెడ్డి కోరారు. మండలంలోని లక్ష్మిపురం ప్రాధమిక పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్క రించుకుని విద్యార్థులు నూతన దుస్తులు మంగళవారం పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడు తు ప్రభుత్వ పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులందరు ప్రైవేటు విద్యార్థులకు ధీటుగా రాణించా లన్నారు. పో టి ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తన ప్రతిభను చాటేవిధంగా సిద్దం కావాలన్నారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయులు తగిన విధంగా నైపుణ్యతను పెంచే విధంగా ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబు నాయక్, పి.అరుణ, ఆయాలు తదితరులు పా ల్గొన్నారు.



## పరిశ్రమ విస్తరణను నిలిపివేయాలి

**చిట్యాల, జనవరి 09, ప్రభాతవార్త:**



మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఎంపిఎల్ పరిశ్రమ స్థాయిని పెంచడాన్ని నిలిపివేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని పరిశ్రమ స్థాయిని పెంచడాన్ని ఆపివేయాలని సిపిఐ చిట్యాల మండల కమిటి నాయకులు తహాశీల్దార్ దశరథకు వినతి పత్రం అందజేశారు. వెలిమినేడు, పిట్టంపల్లి పరిసర గ్రామాల్లో కాలుష్యం పెరిగి భూగర్భ జలాలు కలుషితం కావడం జరిగిందన్నారు. ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణ పనులను ఆపివేసి జనవరి 19న జరిగే ప్రజాభిప్రాయ సేకరణను విచారణను రద్దు చేయాలని వినతి ద్వారా కోరారు. ఈకార్యక్రమంలో ఎండి అక్బర్, ఎస్‌కె. షరీఫ్, బోలుగురి లింగయ్య, మేకల బిక్షం, గుండాల సత్తయ్య, దేవేందర్ తదితరులు ఉన్నారు.

## గరిడేపల్లిలో రాములవారి అక్షింతలు పంపిణి

**గరిడేపల్లి,జనవరి 9 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన గరిడేపల్లిలో రెండురోజులుగా ఇంటింటికి అయోధ్య రాములవారి అక్షింతలను పంపిణి చేస్తు న్నారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను మహిళలు,యువకులు,భక్తులు గ్రూపులుగా విడిపోయి ఇంటింటికి అక్షింతలను అందచేసి అయోధ్యలో ఈనెల 22న రాములవారి ప్రతిష్టపై వివరిస్తున్నారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను పూజలు చేసి వాటిని గ్రామంలో అందరికి పంపిణి చేస్తున్నారు. ఈనెల 22న సాయింత్రం హిందువలందరు తమ ఇంటిని అలంకరించుకుని ఇంటి ముందు వాకిట్లో ముగ్గులు వేసి అయిదు దీపాలను వెలిగి ంచాలని కోరారు.

## రైతు రుణమాఫీ అమలు చేయాలి

**చిట్యాల, జనవరి 09, ప్రభాతవార్త:**



ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారంగా 2లక్షల రూపాయల రుణమాఫీ చేసి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం నాడు జరిగిన రైతు సంఘం చిట్యాల మండల కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రైతుబంధు అమలుపరుస్తూ ధరణిలోనిలోపాలను సవరించి, రైతు రికార్డులలో ఎలాంటి తప్పులు లేకుండా సరిచేయాలని కోరారు. లడే రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఐతరాజు నర్సింహ, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, రైతు సంఘం మండల నాయకులు బొబ్బలి సుధాకర్‌రెడ్డి, అవిశెట్టి నర్సింహ్మ, శీలా రాజయ్య, రాములు తదితరులు ఉన్నారు.

## చీకటిగూడెం గ్రామంలో రాముల వారి తలంబ్రాలు పంపిణీ

**కేతేపల్లి, జనవరి 09, ప్రభాతవార్త:**



చీకటిగూడెం గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి యందు అయోధ్య నుండి వచ్చినటువంటి రాములు వారి తలంబ్రాలు ఆంజనేయ స్వామి గుడిలో పూజ జరిపించి అట్టి తలంబ్రాలను చీకటిగూడెం గ్రామ భక్త మహాశయులందరూ ఎంతో శ్రద్ధగా ఇట్టి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తదుపరి అట్టి తలంబ్రాలను ప్రతి గడప గడపకు పంచడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు గ్రామం పెద్దలు గ్రామస్తులందరూ కలిసి సభ్యులుగా నిర్వహించడం జరిగింది.

# సమస్యల పరిష్కారం దిశగా సర్వసభ్య సమావేశం

**కోదాడ రూరల్, జనవరి 9 (ప్రభాతవార్త)**



సమస్యల పరిష్కార దిశగా అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు నూతన ఎంపిపి మల్లెల రాణి బ్రహ్మయ్య తెలిపారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసి మందలపు కృష్ణకుమారి శేషు, ఎంపిడివో విజయశ్రీలతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు ప్రభుత్వం నిర్వహిస్తున్న రపభుత్వ పథకాలు ఎంత మందికి అందాయి. వాటి వలన ఎంత మంది లబ్ది పొందుతున్నారు వాటిపై వివరణ ఇచ్చారు. ఈ వివరణలకు పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలల్లో నిర్వహిస్తున్న మద్యాహ్న భోజన పథకం నాణ్యమైన భోజనాన్ని అందించడం లేదని, పాఠశాలలో కనీస వసతులను గురించి పట్టించు కోవడం లేదన్నారు. రోజు రోజుకు గణనీయంగా ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిపోతున్న విద్యార్థుల శాతాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రపభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలన్నారు. గ్రామాలకు వెళ్లే ఆర్అండ్‌బి రోడ్లు ఇరుకుగా ఉండడంతో ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయన్నారు. రోడ్డు నిర్మాణ సమయాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మండల పరిధిలో పంట కాలువలు కనుమరుగవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం తో ఆయకట్టు దిగువ ప్రాంతాల రైతులకు సాగు నీరు అందడం లేదని ఆరోపించారు. సంబంధిత అధికారులు కాలువ లను గుర్తించి వాటి మరమ్మత్తులు చేపట్టి రైతుల పొలాలకు నీరు సక్రమంగా అందేలా చర్యలు తీసు కోవాలన్నారు. మండలంలో స్మశాన వాటికలు, విద్యుత్ సమస్య గురించి సమావేశంలో చర్చించి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపిపి మాట్లాడుతూ సమస్యలను ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కోదాడ రూరల్, జనవరి 9 (ప్రభాతవార్త)**

శాంతినగర్‌లోని 132/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు పనుల కారణంగా కోదాడ పట్టణంలో ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు పట్టణ ఏఈ తెలిపారు. విషయాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ వినియోగ దారులు, వ్యాపారస్తులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు. అదే విధంగా విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని తమ్మర, అల్వాలపురం, దోరకుంట, చిమి ర్యాల, మంగలితండా, నల్లబండగూడెం, రెడ్లకుంట గ్రామాల్లో విద్యుత్ సర ఫరా నిలిపివేస్తున్నట్లు రూరల్ ఏఈ తెలిపారు. ప్రజలు, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# ఉప్పల కాంతారెడ్డి జీవితం ఆదర్శం: మల్లు నాగార్జునరెడ్డి

**కోదాడ రూరల్, జనవరి 9 (ప్రభాతవార్త)**

మునగాల పరగణా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఉప్పల కాంతారెడ్డి జీవితం ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో కామ్రేడ్ ఉప్పల కాంతారెడ్డి ప్రథమ వర్ధంతి సభ సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్టగణుపుల ముత్యాలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమం పై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను ఎదురించి పార్టీని కాపాడడంలో కాంతారెడ్డి ముఖ్య పాత్ర పోషించారన్నారు. సిపిఎం కోదాడ డివిజన్ కార్యదర్శిగా, ఎల్‌ఎంబి బ్యాంకు వైస్ చర్మన్‌గా, గ్రామ సర్పంచ్‌గా అనేక భాధ్యతలు నిర్వహిస్తూ ఒక ఆదర్శ కమ్యూనిస్టుగా తన జీవితం గడిపారన్నారు. నీతి, నిజాయితీగా కమ్యూనిస్టు పార్టీకి సేవలందించిన గొప్ప నాయకుడన్నారు. నిరంతరం పేదల కోసం, రైతాంగం కోసం పని చేశాడని, ప్రజా సమస్యలపై ప్రతిఘటన పోరాటాలకు నాయకత్వం వహించడంలో ఆయన పాత్ర గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు



నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, మట్టిపల్లి సైదులు, ముల్కలపల్లి రాములు, దేవరం వెంకటరెడ్డి, జుట్టుకొండ బసవయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల ్లంకొండ సత్య నారాయణ, నాగటి రాములు, రాపోలు సూర్యనారాయణ, డాక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి సూర్యనారాయణ, జాస్తి సుబ్బారావు, భాస్కర్‌రావు, అడ్వకేట్ రంగారావు, నళిని, దాసరి శ్రీను, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించేందుకు కృషి చేస్తా

**కోదాడ రూరల్, జనవరి 9 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని దోరకుంట గ్రామానికి చెందిన ఎడవల్లి వాసు అనే గీత కార్మికుడు వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి గాయ పడి కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్, కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపకులు కెఎల్ఎన్ ప్రసాద్ వాసును పరామర్శించారు. గాయపడిన గీత కార్మికుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించేందుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్య క్రమంలో ఐల రమేష్‌గౌడ్, కొమ్మగాని కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల కాంతారెడ్డి జీవితం ఆదర్శం

**మునగాల, జనవరి 9 (ప్రభాతవార్త)**



మునగాల పరగణా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఉప్పల కాంతారెడ్డి జీవితం ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అమర వీరుల స్మారక భవనంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల కాంతారెడ్డి ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. కోదాడ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమంపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను ఎదురించి పార్టీని కాపాడడంలో కాంతారెడ్డి ముఖ్య పాత్ర పోషించారన్నారు. సిపిఎం కోదాడ డివిజన్ కార్యదర్శిగా, ఎల్‌ఎంబి బ్యాంకు వైస్ చర్మన్‌గా, గ్రామ సర్పంచ్‌గా అనేక భాధ్యతలు నిర్వహిస్తూ ఒక ఆదర్శ కమ్యూనిస్టుగా తన జీవితం గడిపారన్నారు. నీతి, నిజాయితీగా కమ్యూనిస్టు పార్టీకి సేవలం దించిన గొప్ప నాయకుడన్నారు. నిరంతరం పేదల కోసం, రైతాంగం కోసం పని చేశాడని, ప్రజా సమస్యలపై ప్రతిఘటన పోరాటాలకు నాయకత్వం వహించడంలో ఆయన పాత్ర గొప్పదన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సైదా, రామకృష్ణారెడ్డి, గడ్డం వినోద్, కిన్నెర వెంకయ్య, దేవరం శ్రీనివాసరెడ్డి, దేవరం శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఉప్పల పిచ్చమ్మ,కోదాటి రామచంద్రు, వెంకటి, గడ్డం వెంకన్న తదితరుల పాల్గొన్నారు.

## చలానాలపై రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ రూరల్, జనవరి 9 (ప్రభాతవార్త)**

ప్రభుత్వం ప్రకటించిన చలానాలపై రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కోదాడ పట్టణ సిఐ రాము అన్నారు. పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో ట్రాఫిక్ ఎస్ఐ రాంబాబు, సిబ్బందితో కలిసి వాహనదారులకు రాయితీ పట్ల అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రకటించిన రాయితీలపై సమయం సమీపిస్తున్నందున పెండింగ్‌లో ఉన్న చలానాలను కట్టుకునేందుకు ఇది మంచి అవకాశమని, ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ చలానా వెబ్‌సైట్‌లోకి వెళ్లి తమ వెహికల్ నెంబర్ నమోదు చేయగానే పెండింగ్ చలానాలను చూపిస్తూ రాయితీ పోను ఎంత చెల్లించాలో చూపిస్తుందని సమీప మీ సేవా సెంటర్‌కు వెళ్లి పెండింగ్ చలానాలను చెల్లించాలనా ్నరు.

## కార్మికులకు వృత్తి నైపుణ్యంపై శిక్షణ

**నడిగూడెం, జనవరి 9 ప్రభాతవార్త :** మండలంలోని వల్లాపురం గ్రామంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు వృత్తి నైపుణ్యంపై శిక్షణ ఇస్తున్నారు. 18-45 సంవత్సరాల్లోపు వారికి శిక్షకుడు మామిడి కరుణసాగర్ శిక్షణ ఇస్తున్నారు. భవనాల నిర్మాణంలో పాటించాల్సి నైపుణ్యాలను శిక్షణలో వివరించారు. కార్మికులకు భోజన వసతి తో పాటు రోజు రూ. 300 నగదు, యూనిఫామ్, బ్యాగులు, హెల్మెట్‌లు, సర్టిఫికెట్‌లను అందజేయనున్నట్లు నిర్వాహకులు గుండ్లపల్లి బుచ్చిరాములు, రేణుక తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.



## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలి

**నడిగూడెం, జనవరి 9 (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటిని భర్తీ చేయాలన్నారు. 30 నుండి 40 వేల వరకు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు లెక్కలు చూపిస్తున్నందున వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల సమస్యలను తీర్చా లన్నారు. ఏళ్ల తరబడి మెగా డీఎస్సీ కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ పెద్దగా ఉపాధ్యాయ పోస్టులను పేర్కొన లేదన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు.

## ఉజ్వల యోజన పథకాన్ని ఉపయోగించుకోవాలి

**నడిగూడెం, జనవరి 9 (ప్రభాతవార్త)**

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని అర్హులంతా ఉపయోగించు కోవాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ కోరారు. ఈ పథకం కింద కొత్తగా గ్యాస్ కనెక్షన్లు పొందేందుకు ధరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను ధరఖాస్తు ఫారానికి జత చేసి ధరఖాస్తు చేసుకోవచ్చ న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది అర్హులు ఉన్నందున ధరఖాస్తు చేసుకుంటే వెంటనే గ్యాస్ కనెక్షన్‌లను మంజూరు చేయనున్నట్లు పేర్కొ న్నారు. జిల్లా స్థాయిలో ఉజ్వల కనెక్షన్ కమిటీకి చైర్మన్, సభ్యులు ఉన్నందున ధరఖాస్తు చేసుకున్న వారి వివరాలను విచారించి కనెక్షన్‌లను మంజూరు చేయనున్నట్లు సతీష్ తెలిపారు.

## ఇంటింటికి అక్షింతల పంపిణీ

మునగాల, జనవరి 9 ప్రభాతవార్త



అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా మండలానికి వచ్చిన అక్షింతల పంపిణీని రామభక్తులు మంగళవారం నిర్వహించారు. మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో రామభక్తులు ఊరేగింపుగా ఇంటింటికి వెళ్లి అక్షింతలు అందజేశారు. అయోధ్య రామమందిర తీర్థ ట్రస్టు నుండి వచ్చిన అక్షింతలను ఊరేగింపుగా వెళ్తూ అక్షింతలు అందజేశారు. అయోధ్య రామాలయం ప్రాణప్రతిష్ట అనంతరం ప్రతి ఇంట్లో ఐదు దీపాలను వెలిగించి అక్షింతలను తలపై వేసుకోవాలని రామభక్తులు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, కోల ఆంజనేయులు, దల్వాయి సందీప్, లొడంగి సాయి, భద్రరాజు లక్ష్మీభాయమ్మ, ఎలగందుల ఉపేందర్, పావని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

పెన్‌పహాడ్, జనవరి 9 ప్రభాతవార్త



అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో వేద పండితులు పూజలు నిర్వహించి ప్రతి గ్రామానికి అందించడం కోసం అయోధ్య రాముడి అక్షింతలు మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం లో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని ప్రతి ఇంటికి భక్త మండలి ఆధ్వర్యంలో అందించారు. ప్రతి ఒక్కరు వారి స్వగృహం లోనికి అక్షింతలు తీసుకెళ్లి పూజా మందిరాలకు చేర్చుకుని సీతారాముల అనుగ్రహం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తమండలి సభ్యులు, మాజీ సర్పంచ్ రంగినేని భారతి ధర్మారావు, రంగినేని వనమ్మ లక్ష్మీకాంత రావు, గుండపునేని లక్ష్మణరావు, నీలకంఠం జయరాం, గుండపునేని సత్యనారాయణరావు, పేరాల పురుషోత్తం, గుండపునేని రామచంద్రరావు, ఊర్మిళ, తూముల ప్రభావతి, రంగినేని నిర్మల, చనగాని మమత, నేలవెల్లి సుకన్య, దండ సునంద, ధరణి, శోభ, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

## భాదితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

పెన్‌పహాడ్, జనవరి 9 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మండవ శైలజ వెంకన్న పూరి గుడిసె సోమవారం కోతుల స్వైరవిహారంతో విద్యుత తీగలు తెగి షార్ట్‌సర్క్యూట్ జరిగి అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధమై లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగిన సంఘటన విదితమే. ఈ క్రమంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్‌రావు ప్రమాద వివరాలను తెలుసుకుని భాదితురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా గుండపునేని దేవి రూ. 2 వేలు, చనగాని రాంబాబుగౌడ్ రూ. 2 వేలు, దండంపల్లి దేవేందర్ రూ 1500, ఒగ్గు జానయ్య రూ. 1500, దండంపల్లి చిన్నసైదులు రూ. 1000, రంగినేని సతీష్ రూ. 1000, కిషోర్ రూ. 1500, ఒగ్గు శ్రీకాంత్ రూ. 1000, మామిడి శ్రవణ్ రూ. 1000, పేరాల వెకటేష్ రూ. 1000, చనగాని నాగరాజు రూ. 1000 మొత్తంగా రూ. 14500 వారి కుటుంబానికి అందజేశారు. దాతలు చేయూతనందించడం అభినందనీయమన్నారు.

# పేద ప్రజల పక్షాన సిపిఎం నిరంతర ఉద్యమాలు

: చేరుపల్లి సీతారాములు

చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త

పేద ప్రజల సమస్యల పట్ల సిపిఎం నిరంతరం ఉద్యమాలను నిర్వహించి రానున్న రోజుల్లో మరింత క్రియాశీలకంగా మారాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు అన్నారు. సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి శిక్షణా తరగతులు మంగళవారం చౌటుప్పల్‌లో బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సమీక్షించారు. బిఆర్ఎస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలను అమలు చేయడంతోనే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా పరాజయం పాలైందన్నారు. బిజెపి మతోన్మాద విధానాలపై ఉద్యమాలను చేపట్టాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలను చేపడుతూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్లుయు ఎస్.వీరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి




ఎండి.జహాంగీర్, కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, దోనూరి నర్సిరెడ్డి, కల్లూరి మల్లేశం, మేక అశోక్‌రెడ్డి, మంగ నర్సింహులు, గంగదేవి సైదులు, బండారు నర్సింహ, తడక మోహన్, రాగీరు కిష్టయ్య, బొజ్జ బాలయ్య తదితరులున్నారు.

## శ్రీరాముని అక్షింతల పంపిణీ

చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త



శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం నుంచి వచ్చిన అయోధ్య పూజిత శ్రీరాముని అక్షింతలను ఎల్లగిరి గ్రామంలో మంగళవారం సర్పంచు రిక్కల ఇందిరా సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో మారగోని అశోక్, మారగోని దేవేందర్, రిక్కల భాస్కర్‌రెడ్డి, రిక్కల గోపాల్‌రెడ్డి, సుర్కంటి జంగారెడ్డి, సుర్కంటి నాగరాజురెడ్డి తదితరులున్నారు. ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేశారు. అదే విధంగా మున్సిపాలిటీలోని 19వ వార్డులో శ్రీరామ నామం జపిస్తూ పూజలు అందుకున్న శ్రీరాముని అక్షింతలను మంగళవారం విస్తృతంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, ఊడుగు వెంకటేశం, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, తడక సురేఖ, రాజపేట అశోక్, కాసుల వెంకటేశం, మారగోని గణేష్, మలిగె రవి, చింతకింది శ్రీను, అన్నెమోని శివాజీ, మునకుంట్ల సత్యనారాయణ, చింతల శశిధర్‌రెడ్డి, పాలకుర్ల గణేష్, మామిడి శివకుమార్, మలిగె మహేష్ తదితరులున్నారు.

## నర్సింహయ్య సేవలు చిరస్మరనీయం

హాలియా, ప్రభాతవార్త. జనవరి 9:



బడుగు, బలహీన వర్గాల వారికి నియోజకవర్గ ప్రజలకు నర్సింహయ్య చేసిన సేవలు చిరస్మరనీయమని బీఆర్ఎస్ అనుముల మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, హాలియా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం హాలియాలోని బస్టాండ్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నర్సింహయ్య 68వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, నల్లగొండ సుధాకర్ నల్లబోతు వెంకటయ్య, పోషం శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, పొదిల శ్రీనివాస్, సురభి రాంబాబు, అవుల వెంకటయ్య, రావుల లింగయ్య, యడవల్లి నాగరాజు, రామలింగయ్య, ఏడుకొండలు, అంజనేయులు, మారయ్య, వెంకటేశ్వర్లు, అవుల సైదులు, కడారి కృష్ణ,రామలింగం, గురజాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి సమాధి వద్ద నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. జనవరి 9:

దివంగత నేత నోముల నర్సింహయ్య 68వ జయంతి సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ తన స్వగ్రామం పాలెంలో తండ్రి నర్సింహయ్య సమాధి వద్ద మంగళవారం నివాళులర్పించారు. ఈసందర్భంగా సమాధి వద్ద పూలాలలు వేసి నివాళులర్పించి అశీస్సులను తీసుకున్నారు. అయన వెంట తల్లి నోముల లక్ష్మి, తదితరులు ఉన్నారు.



## ఇచ్చిన హామీని నిలుపుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ, జనవరి 9 ప్రభాతవార్త



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలో బెల్టుషాపులను మూయిస్తానని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిలబెట్టుకున్నారని మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎని న్నకల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణ ఆడపడుచులకు సంక్రాంతి కానుకగా 444 సంక్రాంతి స్పెషల్ బస్సులను నడుపుతున్నందున తెలంగాణ ఆడబిడ్డలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎలిమినేటి సత్తిరెడ్డి, సిరపంగి శ్రీనివాస్, మారగోని మల్లేష్, దామెర సత్తయ్య, లపంగి కృష్ణ, దామర పాపయ్య ఉన్నారు.

## పంట మార్పిడితోనే అధిక దిగుబడి సాధ్యం

-ఏఈఓ మౌనిక

**చింతపల్లి ప్రభాతవార్త:** పంట మార్పిడితో అధిక దిగుబడి వస్తుందని ఏఈఓ మౌనిక అన్నారు. మంగళవారం చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించి, పంట మార్పిడి వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, గ్రామ రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను కాపాడండి

**-ప్రజావాణిలో విననవించుకున్న**

**ఎల్లాపూర్ జేఏసీ**

**హసన్ పర్తి, ప్రభాతవార్త:**
గ్రేటర్ వరంగల్ పరిధిలోని 56వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూములు ఏదేచ్ఛగా కబ్జాకు గురికాబడుతున్నాయని గ్రామ జేఏసీ నాయకులు అనేక సందర్భాల్లో సంబంధిత అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గ్రామంలో పూర్వకాలంలో దానం చేసిన భూమిని సైతం కొంతమంది గ్రామ అవసరాలకు లేకుండా మింగేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా ప్రజా అవసరాలకు ఉపయోగపడే నిర్మాణాలను చేపట్టి ప్రభుత్వ భూములను రక్షించుకోవాలని దృఢ సంకల్పంతో జేఏసీ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించబడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రాలను సమర్పించారు. వీరు సమర్పించిన వినతిపత్రంలో గ్రామంలో నిర్మించబడుతున్న నూతన ప్రాథమిక హెల్ప్ సెంటర్ నాణ్యత లోపాలను ఎత్తిచూపుతో సదరు సదరు కాంట్రాక్టర్‌ను మందలించి నాణ్యతతో కూడిన నిర్మాణం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన భూమిని గ్రామానికి అప్పగించాలని సూచించారు. గ్రామానికి చెందిన ఓ దయామయుడు దానం చేసిన భూమిని గత ప్రభుత్వంలోని కొంతమంది ప్రజాప్రతినిధులు కబ్జా చేయుటకు ప్రయత్నించి, ఆ ప్రయత్నాన్ని ఇప్పటికే కొన సాగిస్తున్నారని, వాటికి అడ్డుకట్టలు వేసి ఆ భూమిని గ్రామస్తులకు అప్పగించాలని విన్నవించుకున్నారు. గ్రామంలో ముదిరాజులు లేనప్పటికీ రెండు చెరువులు ఇతర గ్రామాల్లోని ముదిరాజుల ఆధీనంలో ఉన్నాయి. వాటిని ఎల్లాపూర్



గ్రామంలోని నిరుద్యోగ యువకులకు కేటాయించి చేపల పెంపకమును నిర్వహించుకోనుటకు సహకరించాలని కోరారు. హైదరాబాద్ ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చిన వారిలో జేఏసీ కన్వీనర్ దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి బుచ్చి రాములు, ఉపాధ్యక్షుడు రాజ మౌళి, సహాయ కార్యదర్శి షేక్ బాబు, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, నాగరాజు, సభ్యులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకులను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు

**-యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు**

**బనుక శివరాజ్‌యాదవ్**



**జనగామ టౌన్, జనవరి 9 ప్రభాతవార్త :**
కాంగ్రెస్‌పార్టీ నాయకులను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయన్న ఆలోచనలో తెలంగాణ సమాజం బీఆర్ఎస్‌ను గతంలో అధికారంలోకి తీసుకొస్తే గతంలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ఫోర్ట్వంటి మాటలు మాట్లాడే వారు కాంగ్రెస్‌పార్టీ మీద, కాంగ్రెస్‌పార్టీ నాయకులపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చావో ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ముప్పైరోజులు కూడా కాకముందే ముప్పైసార్లు విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు స్థాయిలేదని, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన ముప్పైరోజులు కాకముందే రెండు గ్యారంటీలు అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజా పాలన ద్వారా ప్రతీ ఒక్క పేద కుటుంబాలకు అండగా నిలిచి ఆరు గ్యారంటీలు అందించే పార్టీ అంటే అది కేవలం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని బీఆర్ఎస్ నాయకులు మరోసారి గుర్తుంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఒక్క బీఆర్ఎస్ నాకులు కాంగ్రెస్ పార్టీని కానీ నాయకులను కానీ విమర్శిస్తే ప్రజాక్షేత్రంలో రానున్న ఎన్నికల్లో మళ్లీ ఓటమి తప్పదని ఎద్దేవా చేశారు.

## హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా అజిత్ ఖాన్‌కి వీడ్కోలు

**ప్రభాతవార్త-సుబేదారి:**
హనుమకొండ నందు గల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్ వీడ్కోల్ మరియు అభినందన సభ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శేజా దేవి మాట్లాడుతూ చైర్మన్ పదవీ కాలములో జిల్లా గ్రంథాలయ సంస్థ అత్యున్నత స్థానానికి మరియు అభివృద్ధికి ఎనలేని సేవా కార్యక్రమాలు చేపట్టారు. వారి సేవలు గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు, గ్రంథాలయ సంస్థ పాఠకులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. చైర్మన్ మునుముందు మంచి పదవుల్లో ఆధిరోహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల స్రుజన్ కాంత్, రామప్ప అకాడమీ చైర్మన్ చెంద్రమోహన్ గౌడ్, డిప్యూటీ లైబ్రరీయన్ కరుణాకుమారి, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, కుమారస్వామి, గ్రేడ్-2 లైబ్రరీయన్ మల్సూర్, గ్రేట్-3 లైబ్రరీయన్ పురుషోత్తం రాజు, రాజేశ్, హనుమకొండ జిల్లా



గ్రంథాలయ శాఖ గ్రంధా పాలకులు, జిల్లా గ్రంథాల సంస్థ సిబ్బంది, గ్రంథపాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాముని పవిత్ర అక్షింతలు

**పరకాల, జనవరి 9,ప్రభాతవార్త**



శ్రీరాముల వారికి పూజలు చేసిన అక్షింతలను శాయంపేట, ఆరెపల్లి గ్రామంలో మండల సంయోజక్ గిద్దమారి సురేష్ ఆధ్వర్యంలో భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా అధ్యక్షులు లెక్కల జలంధర్ రెడ్డి లక్ష్మి, శ్రీరాముని తీర్థట్రస్టు వరంగల్ జిల్లా సాహసంయోజక్ ఆర్ఎల్‌కె ప్రసాద్‌లు మంగళవారం ఇంటింటికి వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ జన్మభూమి ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో రామ యందిర నిర్మాణం కోట్లాది హిందువుల కల అని అన్నారు. శ్రీరామ అక్షింతలు నెత్తిపై చల్లుకొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకోవాలనిఅన్నారు. ప్రాణ ప్రతిష్ట జరిగిన రోజు రాత్రి ప్రతి ఇంటిముందు 5 తీపాలను వెలిగించి పండుగ చేసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా ఉన్న హిందువులు మాత్రమే కాకుండా ప్రపంచ నలుమూలలలో ఉన్న హిందువులందరూ 500 సంవత్సరాల నాటి కల నెరవేరబోతున్నటువంటి శుభ తరుణం ఈ నెల 22వ తేదీ రోజు అయోధ్య శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, మాజీ సర్పంచ్ వల్పదాస్ చంద్రమౌళి, గ్రామ సంయోజక్ కడారి చంద్రమౌళి, సాహసంయోజక్ కానుగుల నాగరాజు, బాసని విద్యాసాగర్, వనం దేవరాజ్, నామని శివ, ఉప్పుల రాజు, మోరి రంజిత్, వడ్డేపల్లి శ్రీనివాస్, కుమారస్వామి, కందగట్ల బత్తుల రవి, బత్తుల రాజేష్, బూర రాము, నడిగొట్ల అశ్విత్, ఆన్‌కారి శివ లావణ్య, వెంకన్న, మామిడి భరత్, రాకేష్, పాడి సమ్మిరెడ్డి, దుంపల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ హఠాత్ మరణం

**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**



రంగయ్యావల్లిలో కానిస్టేబుల్ గుండె పోటుతో మృతి చెందాడు. రంగయ్యపల్లి గ్రామానికి చెందిన గొంగళ్ల మల్లయ్య కుమారుడైన గొంగళ్ల యుగేందర్ ఎనిమిదో బెటాలియన్ టిఎస్పిఎస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించుగా ఈనెల 6న స్వగ్రామం రాగా 8న సాయంత్రం చాతి నొప్పి వస్తుందని తండ్రితో చెప్పి తన రూములో నిద్రించగా ఉదయం హైదరాబాద్ విధులకు పోవుటకు తన తండ్రి మల్లయ్య లేపగా తన కొడుకు మరణించాడు గుర్తించాడు అని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో వంగర ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హాస్టల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య పి.శ్రీనివాసరావు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :**
కేయూ నూతన హాస్టల్స్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ మంగళవారం రోజున కేయూ విశ్వవిద్యాలయ నూతన హాస్టల్స్ డైరెక్టర్‌గా ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం అధిపతి ప్రొ. పెద్దమల్ల శ్రీనివాసరావు ప్రస్తుత సంచాలకులు ప్రొ. వై. వెంకయ్య నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఆచార్య మనోహర్ ఆచార్య రామచంనరదం, ఆచార్య కనకరత్నం డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్, డాక్టర్‌శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ మధుకర్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, డాక్టర్ పుల్ల శ్రీనివాస్, డాక్టర్ ఎఫ్రైమ్‌రాజ్ పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ప్రొఫెసర్ శ్రీనివాసరావుకు తమ శుభాకాంక్షలు తెలియచేశారు.



## ఆచార్యశ్రీనివాసరావుకు అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :**
యూనివర్శిటీ హాస్టల్ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసరావుకు అభినందనలు తెలియచేస్తున్న కాకతీయ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ మధుకర్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, డాక్టర్ వేణు, డాక్టర్ గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ విద్యార్థి ఉత్తమ ప్రతిభ

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :**
నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంప్‌లో భాగంగా ఆర్ట్స్ కళాశాలకు చెందిన విద్యార్థి విఘ్నేష్ ఎంపిక కావడం జరిగింది. ఈ ఇంటిగ్రేటెడ్ క్యాంప్‌ను వ ది రో జు ల పా టు హిమాచల్ ప్రదేశ్, ధర్మశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రెక్కింగ్, రాక్ క్లైమ్బింగ్, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని బహుమతిని పొందడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హనుమంతు అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు అభినందనలు తెలిపారు.



## క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కరీంబాద్, జనవరి 9, ప్రభాతవార్త**



ఖిలా వరంగల్ క్రీడా మైదానంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్స్ ముఖ్య అతిథి కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్ మేరుగు అశోక్ మరియు గడ్డం రవి, బేర కిషన్, 35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేణిగుంట్ల శివకుమార్, అంకం సత్యం, యువ నాయకులు నాగుల రవి సాగర్, సుంచు శ్రవణ్, సాయిరాం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చీకట్లను చీల్చిన జ్ఞాన కిరణం ఫాతిమా షేక్

– ప్రధానోపాధ్యాయులు

విక్కుర్తి లక్ష్మీనారాయణ

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆధునిక భారత దేశ ప్రథమ ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 193వ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాతిమా షేక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రాచీన కాలంలో సామాన్యులకు విద్య అందని ద్రాక్షగా ఉండేదని, కేవలం అగ్ర కులాల వాళ్ల మాత్రమే విద్యా భ్యాసం చేయడానికి అర్హులుగా పరిగణించ బడేవారని, మిగతా వారెవరూ చదువుకు అర్హులు కారని, శూద్రులు, దళితులు, మహిళలు విద్య నేర్చుకోవడం నేరం, పాపంగా భావించే వారని, సనాతన మత సంప్రదాయంలో ఎవరైనా వేదం విన్న, ఉచ్చరించిన కఠిన శిక్షలు విధించే వారిని, అలాంటి అజ్ఞాన కాలంలో విద్యాభ్యాసం కోసం ఫాతిమా షేక్ కృషి చేశారని అన్నారు. విద్యను సర్వసామాన్యం చేయడానికి ఫాతిమా అలుపెరగని ప్రయత్నం చేశారని, అగ్ర వర్ణ సమాజం నుంచి ఎన్ని అవమానాలు, బెదిరింపులు, కష్టాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో సమాజ సంస్కరణ కోసం ఫాతిమా పాటు పడ్డారని, సావిత్రి బాయితో కలిసి జ్యోతి రావు పూలే దగ్గరే ఆమె చదువు నేర్చుకున్నారని, సోదరుడు ఉస్మాన్ షేక్ ప్రోత్సాహంతో ఉన్నత చదువులు అభ్యసించారని, సోదరుని సహాయంతో విద్యా వ్యాప్తికి ఫాతిమా ఎనలేని కృషి చేశారని, సుమారు 193 సంవత్సరాల క్రితం ఆనాటి అజ్ఞాన సమాజంలో నాటి ప్రతి బంధకాలన్నింటిని ఛేదించకొని సమాజ సంస్కరణల కోసం నడుం బిగించడం, లక్ష్యాన్ని ముద్దాడటం సామాన్య విషయం కాదని, సావిత్రి బాయి పూలేతోపాటు ఫాతిమా షేక్‌ను స్మరించు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. విపత్కర పరిస్థితుల్లో పూలే దంపతులకు ఆశ్రయం కల్పించి తమ హవేలీని పాఠశాల నిర్వహణ కోసం వితరణగా ఇచ్చి వారితో భుజం, భుజం కలిపి పని చేసిన ఫాతిమా షేక్ కృషిని గుర్తించి సావిత్రి బాయితో సమానంగా గౌరవిస్తూ పీడిత, తాడిత, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె చేసిన త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫాతిమా, సావిత్రి స్ఫూర్తితో బహుజనులంతా కలిసి హక్కుల కోసం సమష్టి పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని, అన్ని కులాల, మతాల వాళ్లను, మహిళలను విద్యావంతులను చేసిన గొప్ప సామాజిక అధ్యాపకురాలు ఫాతిమా షేక్ చరిత్రను అన్ని భారతీయ భాషలలో పాఠ్య పుస్తకాలలో చరిత్ర రూపొందించే విధంగా ప్రభుత్వాలు ముందడుగు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోస్టాఫీస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

–జిల్లా పోస్టల్ అధికారి దయానంద్

**చందుర్తి, ప్రభాతవార్త.**



కేంద్ర ప్రభుత్వం ఇటీవల నూతన సంవత్సరంను పురస్కరించుకొని ప్రవేశ పెట్టిన పోస్టాఫీస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల సబ్ డివిజన్ పోస్టల్ అధికారి పి.దయానంద్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం నుంచి పెంచిన వడ్డీ రేట్లతో పోస్టాఫీస్ చిన్న మొత్తాల పొదుపు పథకాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయని, రాజన్న సిరిసిల్ల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచు కోవాలని పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని పది డిపార్ట్‌మెంట్ పోస్టాఫీసులతో పాటు 87 బ్రాంచి పోస్టాఫీసులలో స్పీడ్ పోస్ట్ బుకింగ్, ఎలక్ట్రానిక్ మనీ ఆర్డర్, పోస్టల్ రెవెన్యూ స్టాంప్ సేల్స్, పోస్టల్ ఇన్సూరెన్స్, చిన్న మొత్తాల పొదుపు పథకాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్రం సిరిసిల్ల సబ్ పోస్టాఫీస్‌లో ఆధార్ సేవా కేంద్రం అందుబాటులో ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీల స్కీం, రేషన్ కార్డుల కోసం అప్లై చేసేందుకు ఆధార్‌లో కావాల్సిన మార్పులు చేసుకోవచ్చని అన్నారు. ఇతర ఆధార్ సంబంధిత సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత కాలానుగుణంగా తపాలా శాఖ రూపాంతరం చెందుతూ ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్ ద్వారా అందిస్తుందని అన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలు, సేవలను తమ దగ్గరలోని పోస్టాఫీస్ శాఖలలో పొందాలని కోరారు.

# ఇంటింటికి అయోధ్య శ్రీరామ అక్షింతలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో అయోధ్య రామ మందిర శ్రీ రామ పూజిత అక్షింతలను శ్రీ రామాలయ ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఇంటింటికి వితరణ చేశారు. జైశ్రీరామ్ అంటూ భక్తి పాటలతో గడప గడపకు తిరుగుతూ అయోధ్య శ్రీ రామ అక్షింతలను గ్రామస్తులకు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతుందని, ఆ రోజు ప్రజలు తమ ఇండ్లలో ఐదు దీపాలను వెలిగించి, భక్తిని చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడిగల మానస రాజు, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఎంపిటిసి కోడి అంతయ్య, ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, గజబింకర్ సంతోష్, నులుగొండ శ్రీనివాస్, కాశీ చరణ్, నేరెళ్ల అనిల్ గౌడ్, చిలివేరి ప్రశాంత్, జూకంటి అఖిల్, ఇటికాల మహేందర్, అనల్దాస్ వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి, అంకారపు మహేష్, సామల రమేష్, మోర లక్ష్మీరాజం, మచ్చ శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, మోర రాజు, నేరెళ్ల నరసింగంలతోపాటు శ్రీరామాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ఢీకొన్న సంఘటనలో వృద్ధుడికి గాయాలు

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో చందుర్తి మండల కేంద్రానికి చెందిన నక్క యూసఫ్ (70) అనే వృద్ధుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. అంబేద్కర్ బస్టాండ్ ప్రాంతంలో నడుచుకుంటూ వెళ్తున్న యూసుఫ్‌ను వేములవాడ నుంచి కోరుట్లకు వెళ్తున్న టిఎస్ 21 టి 5257 అనే ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయ పడ్డ యూసుఫ్‌ను చందుర్తి ఆసుపత్రికి తరలించి, ప్రాథమిక చికిత్స చేయించి, వేములవాడ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని చందుర్తి ఎస్ఐ అశోక్ సందర్శించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని ముస్తాబాద్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రెడ్డి మంగళవారం కలిశారు. ముందుగా మొక్క అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి సూచనల మేరకు ఎగువ మానేరు పరివాహ ప్రాంత రైతులకు నీటిని విడుదల చేయాలని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని ముస్తాబాద్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రెడ్డి కలిసి కోరారు.

# ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణను నిలిపివేయాలి


**చిట్యాల రూరల్, జనవరి 09, ప్రభాతవార్త:**



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలోని ఎంపిఎల్ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాంజ్, ఐరన్ పరిశ్రమ విస్తరణను వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం జిల్లా కలెక్టర్, ఆర్డీవో, కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు, చిట్యాల తహశీల్దార్ దశరథకు వినతి పత్రాలు అందజేశారు. ఎంపిఎల్ పరిశ్రమ నుండి వెలువడే దుమ్ము, ధూళీ కణాలతో వెలిమినేడుతో పాటు సమీప గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, కాలుష్యకారక ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వవద్దని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పోలగోని విజయ్ ప్రసాద్, దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, అంతటి సురేష్ కుమార్, సురుగూరు శివకుమార్ రెడ్డి, పబ్బు శంకర్ ఉన్నారు.

# టిపిసిసి సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో నీలకంఠం రాజు

**చిట్యాల రూరల్, జనవరి 09, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నకిరేకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నీలకంఠం రాజు మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన టిపిసిసి సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పార్టీ వ్యవహారాల నూతన ఇంచార్జి దీపాదాస్ మున్షి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి సోషల్ మీడియా విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళి పార్టీ విజయానికి చేసినందుకు దీపాదాస్ మున్షి సోషల్ మీడియా కోఆర్డినేటర్లను ఆమె అభినందించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నీలకంఠం రాజును కూడా అభినందించారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అత్యధిక ఎంపి స్థానాలకు కైవసం చేసుకునేలా సోషల్ మీడియా కృషి చేయాలని ఆమె సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ విప్‌ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**చందుర్తి, ప్రభాతవార్త.**

ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్‌ను వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు న్యాత నవీన్ శాలువాతో సన్మానించారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరిన్ని పదవులు అధిరోహించాలని, వేముల వాడ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి యూత్ కాంగ్రెస్ నాయ కులు దయ్యాల జాన్, బండపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లపు ఇసాక్, మల్లారం రాజేందర్,మల్యాల కృష్ణ, రాహుల్ రవి తదితరులున్నారు.

# ఆరు గ్యారంటీల కోసం దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దు

- కళ్యాణలక్ష్మి చెక్కులను నాకోసం ఆపొద్దు
- ఏ సమస్య ఉన్నా నా దగ్గరకు రండి నేను పరిష్కరిస్తా
- చెక్కుల పంపిణీలో ప్రజలకు భరోసా
- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు జనవరి 9 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఆరు గ్యారంటీలకు సంబంధించి దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ఆయా గ్రామసర్పంచ్‌లతో కలిసి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన తెలంగాణ ఇప్పుడు వచ్చిందని, ప్రజల వద్దకే పాలన తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. ప్రతినెల లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేయాలన్నారు. ఏ పని ఉన్నా క్యాంప్ ఆఫీస్‌కువస్తే పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. బెల్ట్‌షాపులు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయమని దానికోసం ప్రజలంతా నాతోకలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ నరేందర్, డిప్యూటి తహసిల్దార్ నరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్‌నేత, పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు బీమనపల్లి సైదులు, సర్పంచ్‌లు మిర్యాల వెంకటేశ్వర్లు, జాల వెంకన్నయాదవ్, పగిళ్ల భిక్షం, నడిపెల్లి యాదగిరి, జక్కల శ్రీను, నాయకులు పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి యాదయ్య, తాడికొండ సైదులు, పందుల భాస్కర్, బొల్లం వెంకన్న, సాగర్ల లింగస్వామి, ప్రకాష్, ఎండి.అన్వర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలి



**పాలకవీడు జనవరి 9ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ది చెందిన మతసామరస్యానికి చిహ్నామైన జాన్‌పహాడ్ దర్గా వద్ద ఈనెల 25, 26, 27 తేదీలలో నిర్వహించే వార్షిక ఉర్సు ఉత్సవాలను విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక సూచించారు. మంగళవారం దర్గా సమీపంలో జెపిఎస్ ఫంక్షన్‌హాల్‌నందు ఉర్సు నోడల్ అధికారి, హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ వాస్తవానికి ముస్లింల దర్గా అయినప్పటికీ అన్ని మతాల ప్రజలు దర్గాకు విచే స్తున్నప్పటికీ వక్ఫ్‌బోర్డు తగిన సౌకర్యాలు కల్పించడంలో వైఫల్యం చెందుతుందని స్థానికులు ఆరోపిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఉర్సు ఉత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి పనులకు కలెక్టర్ డిఎంఎఫ్‌టి నిధులు రూ.13 లక్షలు కేటాయించగా తక్షణ అవసరాలైన మరుగుదొడ్లు, స్నానపుగదులు, డైనింగ్ హాల్, తాగునీటి సౌకర్యం కోసం వ్యయం చేయాలని అధికారులను ఆదేశి ంచారు. డెక్కన్, పెన్నా సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఉర్సు నిర్వహణకు సంబంధిత అధికారులు ఏర్పాటు చేసే సౌకర్యాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 80 మంది సిబ్బందితోపాటు అదనంగా 40మంది కార్మికులను తీసుకొని 8జోన్లలో మూడుషిఫ్ట్‌ల్లో పారిశుద్ధ్య నిర్వహణ చేపడుతున్నట్లు డిఎల్‌పివో తెలిపారు. కోదాడ డిఎస్‌పి ప్రకాశ్, హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు అధికారులు ముందుగా పార్కింగ్ స్తలాన్ని కేటాయించాలని లైటింగ్, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, ఉర్సుకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అవాంచనీయ సంఘటనలు జరగకుండా 500మందితో బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 3 వైద్యశిబిరాలు, దర్గా వద్ద 108 వాహనం ఏర్పాటు చేయాలన్నారు. కోదాడ, సూర్యపేట, మిర్యాలగూడ డిపోలనుంచి 30బస్సులు నడపనున్నట్లు, అదనంగా 15బస్సులు నడపనున్నట్లు కోదాడ డిపోమేనేజర్ శ్రీహర్ష తెలిపారు. సమీక్ష సమావేశానికి ముందు అదనపు కలెక్టర్ ప్రియాంక దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ శ్రీదేవి, ఎంపిడివో వెంకటాచారి, ఎస్ఐ లింగయ్య, పీఆర్ఏఈ నాయిని ప్రదీప్, జాన్‌పహాడ్ దర్గా సర్పంచ్ రూపావత్ గోరి, మండలకాంగ్రెస్ అధ్యక్షులు సుబ్బారావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 100 రోజుల్లో హామీలు అమలు చేస్తాం

-ప్రభుత్వ విఫ్ ఐలయ్య



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100 రోజుల్లో పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన దైన వ్యూహంతో ముందుకు వెళ్తు హామీలను అమలు చేస్తారని అన్నారు. ప్రజాపాలనలో ఇచ్చిన ధరఖాస్తులను నిషితంగా పరిశీలించి ఆన్‌లైన్ చేస్తున్నట్లు తెలిపారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నట్లు అయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్త, స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ డీ.నవ్య, ఎంపీడీవో నిరంజన్‌వలి, తదితరులు పాల్గొన్నారు.



# గడువులోపు ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలి

- ఆర్డీవో దామోదర్‌రావు



**మునుగోడు జనవరి 9 ప్రభాతవార్త :** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని 27 గ్రామపంచాయితీల నుండి వచ్చిన దరఖాస్తులను గడువులోపు ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలని చండూర్ ఆర్డీవో దామోదర్‌రావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని తహసిల్దార్, ఎంపిడివో కార్యాలయాలలో చేపట్టిన డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని అకస్మిక తనిఖీ చేశారు. దరఖాస్తులను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా నమోదుచేసే విధంగా టీం లీడర్లు చొరవ చూపాలన్నారు. ఈనెల 17వ తేదిలోపు నమోదు ప్రక్రియ యుద్ధప్రాతిపదికన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ నరేందర్, ఎంపిడివో భాస్కర్, డిప్యూటి తహసిల్దార్ నరేష్, సూపరిండెంట్ విజయభాస్కర్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ పనులను తనిఖీ చేసిన కలెక్టర్



**వలిగొండ ప్రభాతవార్త:** ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను కంప్యూటరీకరణ(డెటా ఎంట్రీ) కార్యక్రామన్ని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జండగే ఆకస్మికంగా తనఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తుల డాటా ఎంట్రీని ఎలాంటి అవకతవకలు లేకుండా లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా క్షుణ్ణంగా పరిశీలించి కంప్యూటర్‌లో నమోదు చేయాలని, నిరుపేదలకు ప్రభుత్వం అందించే అభయహస్తం ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఏ ఒక్క దరఖాస్తు ఎంట్రీ కాలేదని చెప్పకుండా శ్రద్ధతో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి, ఎంపీఓ కేదారేశ్వర్, ఆర్ఐలు కరుణాకర్ రెడ్డి, మనోహర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌వోసిని అందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**చండూరు, జనవరి 9 ప్రభాతవార్త**

పేదల పాలిటి సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలో మేడిపల్లి లక్ష్మణ్ కుమారుడు గౌతమ్ బ్రెయిన్ నందు గడ్డతో మానసికంగా ఆరోగ్యం క్షీణిస్తుందని పెద్ద మొత్తంలో ఆపరేషన్‌కు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలుపగా స్థానిక కాంగ్రెస్ నాయకులు కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్ యాదవ్‌లు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా రూ. 2.50 లక్షల ఎల్‌వోసిని మంజూరు చేయించి మంగళవారం మునుగోడు క్యాంపు కార్యాలయంలో బాలునికి అందించారు. ఆపరేషన్‌కు ఖర్చు ఎక్కువైనా భరిస్తామని, డాక్టర్లతో మాట్లాడుతానని భరోసానిచ్చారు. ఎమ్మెల్యేకు బాలుని తల్లిదండ్రులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూతరాజు వేణు, ఐతరాజు మల్లేష్, కల్లెట్ల మారయ్య, ముజ్జు, నల్లగంటి మల్లేష్, వెంకన్న, గంజి వెంకటేశ్వర్లు, రావిరాల రాజు, చెరిపల్లి సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


**బీబీనగర్, జనవరి 9 ప్రభాతవార్త**



బస్సు-ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ యుగేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉఆన్నుయి. చంద్రాపూర్ కాలనీ పాత ఆల్వాల్‌కు చెందిన గంట గంద్ర సుమంత్(40) వ్యక్తిగత అవసరాల కోసం టిఎస్21జె 6664 స్కూటీపై భువనగిరికి వెళ్లి తిరుగు ప్రయాణంలో బీబీనగర్ మండల కేంద్రంలోని మాధవరెడ్డి విగ్రహం వద్దకు చేరుకోగానే అదే సమయంలో వరంగల్ డిపోకు చెందిన టిఎస్03జెడ్ 0506 నెంబర్ గల ఆర్టీసి బస్సు అతి వేగంగా వచ్చి స్కూటర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటరిస్టు తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు మృతుడి తండ్రి గంద్ర సుగుణాకట్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ యుగేందర్ తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డిని పరామార్శించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం

**బీబీనగర్, జనవరి 9 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హైటెక్ సిటీలోని యశోద ఆస్పత్రిలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మంగళవారం పరమార్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.

## రామలింగేశ్వర ఆస్వమి ఆలయ చైర్మన్‌గా గుత్తా శేఖర్‌రెడ్డి

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 9 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా గుత్తా శేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శేఖర్‌రెడ్డిని సత్కరించారు. శేఖర్‌రెడ్డిని నియమాకం పట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు

**చిట్యాల, జనవరి 09, ప్రభాతవార్త:**



జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ గత కొన్ని ఏళ్ళుగా వివిధ సేవా కార్య క్రమాలు చేపడుతున్నారు. ఏడుగురు వ్యక్తులతో కలిసి అసరా సంస్థ ఏర్పాటు చేశారు. సంస్థను సోమవారం రిజిస్ట్రేషన్ చేయించారు. అధ్యక్షుడిగా మేడి హరికృష్ణ వ్యవహరించనున్నారు. భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కమిటి సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నిరుపేద విద్యార్థులను ఆదుకోవడమే ఫౌండేషన్ లక్ష్యం

### ఫౌండేషన్ సభ్యుడు పంతంగి కరుణాకర్‌గౌడ్

### 200 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

**చిట్యాల రూరల్, జనవరి 09, ప్రభాతవార్త:**

నిరుపేద విద్యార్థులను ఆదుకోవడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని ఆ ఫౌండేషన్ సభ్యుడు పంతంగి కరుణాకర్‌గౌడ్ పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి వనిపాకల, గుండ్రాంపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సుమారు 200మంది విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సమకూర్చిన స్టడీ మెటీరియల్స్‌ను మంగళవారం ఆయన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. ఫౌండేషన్ చైర్మన్ సమకూర్చిన స్టడీ మెటీరియల్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సమయాన్ని వృధా చేసుకోకుండా చదివి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



ఈకార్యక్రమంలో పిఆర్‌టియు తెలంగాణ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బాదం భిక్షపతి, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతూరి సైదులు గౌడ్, కరుణాకర్‌రెడ్డి, కొండకింది అంజిరెడ్డి, ఫౌండేషన్ సభ్యులు ఎలకలపల్లి మహేష్, సమ్మిడి నవీన్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహ్మాయ్య జయంతి వేడుకలు

**నాగార్జునసాగర్, జనవరి 09, ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల నర్సింహ్మాయ్య జయంతి సందర్భంగా మంగళవారం హిల్‌కాలనీ నెహ్రూ పార్క్ నందు దివంగత మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహ్మాయ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తనయుడు నాగార్జునసాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్ ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పట్ల పెద్దన్నగా బడుగు బలహీన వర్గాలకు అనేక సేవలు అందించిన మహానీయులు అని ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మంద రాఘువీర్ బిన్ని, పట్టణ



ప్రధాన కార్యదర్శి భూషరాజులు క్రిష్టయ్య, నల్లగొండ సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్ చంద్రయ్య, శ్రీకర్ నాయక్, శివాజి నాయక్, శ్రీను, నకిరేకంటి సైదులు, రామస్వామి, హాజి, నజీర్, కొండల్, అర్జున్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం ప్రభుత్వ పాఠశాలలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

**చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లోని జెడ్పీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా॥జయంత కుమార్, శ్రీసౌజన్యల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులను అందజేశారు. అదే విధంగా విద్యార్థులకు సమకూర్చిన ఉచిత స్కూల్ బ్యాగులు, సైండిల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపిటిసి జెల్లా ఈశ్వరమ్మ, ఎస్ఎంసి చైర్మన్‌లు కె.అశోక్, ఉపాధ్యాయులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## అయోధ్య రాముని అక్షింతలకు ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, జనవరి 9 ప్రభాతవార్త**

అయోధ్య శ్రీ రాములవారి పాదాలను తాకిని అక్షింతలకు మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 22న అయోధ్యలో శ్రీ రామలల్లా ప్రతిష్ఠాపన జరిగేసమయంలో 5 దీపాలను వెలిగించిన రామ నామ జపము చేయాలని, అనంతరం ఈ అక్షింతలను శిరస్సుపై ధరించాలని ఆలయ అర్చకులు వివరించారు. కార్యక్రమంలో పసునూరి దయాకర్, జెనిగె కనకయ్య, మునుకుంట్ల గణేష్, కానుకుర్తి సంతోష్, పాలకూరి రమేశ్, బండారు రమేశ్, రేపాల శంకర్, బండారు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మునుగోడు జనవరి 9 ప్రభాతవార్త**



మునుగోడులోని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరించారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఈ సందర్భంగా నియోజకవర్గంలోఉన్న విద్యావ్యవస్థ పనితీరుపై ఆయన చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థ మెరుగుపడాలని, పిల్లలు ప్రైవేట్ బడులవైపు చూడకుండా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి మండలంలో 8నుండి 10 ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయడానికి కావలసిన మౌలిక సదుపాయాలపై వారంరోజుల్లో రిపోర్ట్ ఇవ్వండని మండల విద్యాశాఖ అధికారులను అదేశించారు. ప్రభుత్వ నిధులతోపాటు ఇతర నిధులను సమకూర్చి మోడల్ పాఠశాలలను అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పనితీరు మార్చుకోవాలని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని కోరారు. పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్య క్రమంలో మునుగోడు మండల ఏఈవో నరసింహ, పిఆర్‌టియుటిఎస్‌నాయకులు యూసుఫ్‌పాషా, శ్రీనివాస్, కళావతితోపాటు పలువురు టీచర్లు పాల్గొన్నారు.

## నేడు వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం

**చిట్యాల రూరల్, జనవరి 09, ప్రభాతవార్త:**

చిట్యాల మండలం వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ భిక్షంపై డిసీఓ సమక్షంలో బుధవారం అవిశ్వాస సమావేశం జరగనుంది. పిఏసిఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం విధులు సక్రమంగా నిర్వహించకుండా పాలకవర్గానికి తెలియకుండా స్వంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ చైర్మన్ భిక్షంపై అవిశ్వాస తీర్మానానికి అనుమతించాలని కోరుతూ ఆసంఘం వైస్‌చైర్మన్‌తో పాటు మరో ఆరుగురు డైరక్టర్లు గత నెల 15న జిల్లా సహకార అధికారికి తీర్మాణం ప్రతులను అందజేశారు. ఈ మేరకు డిసెంబర్ 19న డిసిఓ సంఘం డైరక్టర్‌లకు జనవరి 10న నిర్వహించనున్న అవిశ్వాస సమావేశానికి హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. నేడు (బుధవారం) డిసిఓ సమక్షంలో ఆ సంఘం కార్యాలయంలో ఉదయం 11 గంటలకు డైరక్టర్లతో సమావేశం నిర్వహించనున్నారు.

# ఈపాస్ ద్వారానే ఎరువులు, యూరియా విక్రయించాలి

## ఫర్టిలైజర్‌షాపులను తనిఖీ చేసిన ఎడిఏ పోరెడ్డి నాగమణి

*మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త*

ఫర్టిలైజర్ షాపుల యాజమాన్యం రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలని మిర్యాలగూడ వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి అదేశించారు. మంగళవారం పట్టణంలోని శ్రీ వెంకటరమణ ఫర్టిలైజర్ ఏజెన్సీ, మార్క్‌ఫ్డ్,విశ్వామిత్ర అగ్రోకెమిల్స్, ఎంబి అక్కయ్యషాపులను అకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ యాప్‌లో భాగంగా రికార్డులను పరిశీలించి నివేదికను అన్‌లైన్‌లో సమర్పిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయశాఖ కమిషనర్ లాగిన్‌లో ఈ యాప్ పొందుపరిచాలని,వారంలో రెండు రోజుల పాటు అరు షాపులను సందర్శించి రికార్డులను పరిశీలించి వాటి వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారని తెలిపారు. అందులో భాగంగా రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, ఏ రోజుకారోజు స్టాక్ వివరాలను రికార్డులో నమోదు చేసుకోవాలని షాపు యాజమానులకు సూచించారు. అధికారులు నిర్వహణలో అలసత్యం వహించవద్దని కోరారు. ఈ పాస్ ద్వారానే ఎరువులు, యూరియా విక్రయించాలని సూచించారు. అమ్మకాలను ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో లక్షా పదివేల ఎకరల సాగు విస్తీర్ణం ఉందని, ఈ సీజన్లో



సుమారు 70వేల ఎకరాలలో పంటు సాగు చేశారని తెలిపారు. ప్రస్తుతం వాతావరణంలో చలి ఎక్కువగా ఉండడం వల్ల అగ్గితెగుళ్ల పంటలకు సోకుతున్నాయ, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకొని తెగుళ్ల నివారించుకోవాలన్నారు. పంటకు అవసరమైన పోషకాలు అందే విధంగా ముందులను పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందులోబాటులో ఉందని తెలిపారు. అమె వెంట శ్రీకాంత్‌లున్నారు.

## ప్రజా భాగస్వామ్యంతో నేర నియంత్రణ

### -మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి

*త్రిపురారం, జనవరి 9 ప్రభాతవార్త*

శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల బాధ్యతని, అందుకు ప్రజా భాగస్వామ్యంతోనే నేర నియంత్రణ సాధ్యమని మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటిరి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయ పరిధిలోని పోలీస్‌స్టేషన్లను తరచూ తనిఖీలు చేస్తూ కేసు నవెూదు, పరిశీలన, విచారణ, తీసుకున్న చర్యలు బాధితులకు జరుగుతున్న న్యాయం తదితర అంశాలపై స్థానిక స్టేషన్ హౌస్ అఫీసర్ అనురిస్తున్న పద్దతులు, చట్టపరిరక్షణలో తీసుకంటున్న చర్యలను తదితర అంశాలను తెలుసుకోవడంతో పాటు రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. పోలీస్‌శాఖ పనితీరుపై ప్రజల్లో నమ్మకం, సదుద్దేశం కలిగేలా వ్యవహరించాలన్నారు. ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్ అని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలంతా సహకరించాలన్నారు. ఒక సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమని, అదే స్పూర్తితో స్థానిక



ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల, దాతల సహకారంతో ప్రతి గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేలా సహకరించాలన్నారు. అయన వెంట హాలియా పోలీస్ వలయాధికారి గాంధీనాయక్, ఎస్ఐ కైకూరి వీరశేఖర్, ఎఎస్ఐ రామయ్య, డిఎస్‌పి రైటర్ కె.లక్ష్మణ్ యాదవ్‌లున్నారు.

## పారదర్శకంగా డాటా ఎంట్రీ పనులు

*త్రిపురారం, జనవరి 9 ప్రభాతవార్త*



ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత నెల 28 నుండి ఈనెల 6 వరకు చేపట్టిన అభయహస్తం పథకంలో భాగంగా అరు గ్యారెంటిలో అమలు కొరకు నిర్వహించిన ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా,ఎలాంటి తప్పులకు అస్కారం లేకుండా యుద్ధప్రాతిపదికన డాటా ఎంట్రీ పనులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. మంగళవారం స్థానికంగా అమె మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో నాలుగు టీమ్‌ల అధ్వర్యంలోని అధికారుల బృందం మహాలక్ష్మి,చేయూత, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లతో పాటు రేషన్‌కార్డుల కొరకు సమర్పించిన దరఖాస్తులను ఎంపిడిఓ అలివేలుమంగమ్మ, ఎంపిఓ దూపాటి బిక్షంరాజు, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు బి.సత్యప్రభలతో కూడిన లీడర్ల పర్యవేక్షణలో డాటా ఎంట్రి ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు అమె తెలిపారు. అమె వెంట ఎఅర్ఐ గుండెబోయిన సైదులుయాదవ్‌లున్నారు.

## 11న జప్తు చేసిన వాహనాలకు వేలం

### సిఐ మహేశ్వర్‌రెడ్డి

*మిర్యాలగూడ క్రైం,జనవరి 9 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో జప్తు చేయబడిన ద్విచక్రవాహనాలతో పాటు ఒక కారు, ట్రాక్టర్ ట్రాలీకి బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం అయన స్థానికంగా మాట్లాడుతూ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి అదేశానుసారం ఈనెల 11న ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే వేలంలో అసక్తి ఉన్న వారు పాల్గొనాలని కోరారు. ఇతర వివరాలకు ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

## ముస్లీం ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి

*మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త*



తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ మిర్యాలగూడ డివిజన్ సర్వసభ్య సమావేశం పట్టణంలోని బంగారుగడ్డ కైరళి పాఠశాలలో నిర్వహించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జానిపాష, అజీమొద్దీన్‌ల అధ్వర్యంలో జరిగిన సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి నఫీస్ అహ్మద్, జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఏఏ ఖాన్‌లు హాజరై మైనార్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి అభ్యున్నతికి టిఎస్‌ఎంఈఎస్ఏ పనిచేస్తుందన్నారు. ఈ సమా వేశంలో ఎండి అలీం, దస్తగిరి, మహిమూద్‌అలీ, సాజీద్‌అలీ, నుస్రత్‌అలీ, అమీనుద్దిన్, జాన్ మొహమ్మద్, సమీర్‌అహ్మద్, గులాం అహ్మద్,మక్బూల్‌అహ్మద్, ఫాతిమా, మెహ్రున్నిస, వహీదా, తస్లీమ్, రియాజ్, మహబూబ్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.




## నోముల నర్సింహ్మయ్య సేవలు చిరస్మరణీయం

### - బీఅర్ఎస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య

*తిరుమలగిరి సాగర్, జనవరి 09, ప్రభాతవార్తః*



దివంగత నేత, పేదల పక్షపాతి, మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహ్మయ్య సేవలు చిరస్మరణీయమని బీఅర్ఎస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య అన్నారు. మంగళవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో నోముల నర్సింహ్మయ్య జయంతి సందర్భంగా మండల పార్టీ అధ్వర్యంలో అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాగయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికోసం చేసిన పోరాటాలు, నియోజకవర్గంలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు మరువలేనివని అయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షులు చవ్వా నాసర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పగడాల పెద్దిరాజు, బీసీ సెల్ అధ్యక్షులు మేకపోతుల కార్తీక్, సోషల్ మీడియా అధ్యక్షులు గోపి, గ్రామ రైతు అధ్యక్షులు శాగం కోటిరెడ్డి, సర్పంచ్ సలహాదారులు అంగోతు కోట్యానాయక్, వీరబోయిన మల్లిఖార్జున్, నర్సింగ్ వెంకటేశంగౌడ్, మేరావత్ రతన్‌నాయక్, సీతారాం, దండెం శ్రీను, మహేశ్వరం నాగరాజు, వెంకటరావు, వెంకటయ్య, రామ్‌కోటి, బాలునాయక్, రత్యానాయక్ తదితరులు ఉన్నారు.

## అన్నదానం చేసిన బుసిరెడ్డి పౌండేషన్

*తిరుమలగిరి సాగర్, జనవరి 09, ప్రభాతవార్తః*



బుసిరెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి రంగారెడ్డి అన్నదాన కార్యక్రమం చేశారు. మంగళవారం తిరుమలగిరి సాగర్ మండలం నేతాపురానికి చెందిన సిగపట్ల వెంకటేశ్వర్లు (50) మృతి చెందారు. అయన అంత్యక్రియల అనంతరం బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ రంగారెడ్డి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటుంబాలకు బుసిరెడ్డి పౌండేషన్ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్థికంగా ఇబ్బంది ఉన్న పేదవాళ్లు 9581742356 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మేడి ప్రియదర్శిని జన్మదిన వేడుకలు

చిట్యాల రూరల్, జనవరి 09, ప్రభాతవార్త:



బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని జన్మదిన వేడుకలను చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో పార్టీ శ్రేణులు, అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు ఆమె హాజరై కేక్‌కట్ చేశారు. ఈసందర్భంగా పలువురు ఆమెను శాలువాలతో సత్కరించి జ్ఞాపికను బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆ గ్రామంలోని నిరుపేదలకు ఆమె దుప్పట్లు, నగదు సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్,నాయకులు మునుగోటి సత్తయ్య, జోగు శేఖర్, జోగు యోగి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వం రామమయం

నార్కట్‌పల్లి, జనవరి 9 ప్రభాతవార్త



హిందువుల చిరకాల వాంఛగా నిలిచిన అయోధ్య రామాలయం పూర్తి అయి ప్రారంభించడానికి సిద్ధమవుతున్న వేళ అంతారామమయంగా మారింది.ప్రతి హిందువు అయోధ్య వెళ్ళలేక పోయినా అక్కడి నుండే స్వామి వారి ఆశీర్వాదం ప్రతి ఒక్కరికీ అందేలా శ్రీ రామజన్మభూమి తీర్థ ట్రస్ట్ వారు చేసిన ఏర్పాటుతో ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో రాములవారి ప్రవేశంతో అంతా రామమయంగా మారుతుంది.ప్రతి గడపకు అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో శ్రీ రామువారి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.గ్రామ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ ప్రథమపౌరులు స్థానిక సర్పంచ్ నూకల శంకర్‌కు రామాలయ పటం, ఆహ్వానపత్రిక, స్వామి వారి పాదాలను స్పృషించిన అక్షింతలను అందజేశారు.గ్రామంలో ప్రతి గడపకు అక్షింతలను అంద జేశా రు. కార్యక్రమంలో కొరివి శంకర్, పంజాల శేఖర్, పనస ఉపేందర్, అంతటి రవి, గడ్డం పశుపతి, పంతంగి జానయ్య సైదమ్మ, సోదులు, భరత్, గాలయ్య, శివ, రఘుమాచారి, స్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలి

ధర్మపురి,ప్రభాతవార్త :

రైతులు వ్యవసాయ సాగు కోసం తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి సూచించారు.ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు బావి,పైప్‌లైన్ తవ్వకం కోసం రూ.4 లక్షల విలువగల చెక్కును అందించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తీసుకున్న రుణాలు సకాలం చెల్లిస్తే తక్కువ వడ్డీ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వరరావు,సహకార సంఘం సీఈవో అయ్యోరి రాజేష్ తదితరులున్నారు.

## కుర్రారం గ్రామంలో అయోధ్య అక్షింతల వితరణ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని కుర్రారం గ్రామంలో అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమం గడపగడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీరామ నామస్మరణతో భజనలు చేస్తూ ఇంటింటికి వెళ్లి అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను అందజేస్తూ అయోధ్య ఫోటో, కరపత్రం అందజేశారు. మంగళ హారతులతో మహిళలు స్వాగతం పలికారు.

## ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్‌ను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి

నేరేడుచర్లటౌన్ జనవరి 9 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తులను నేరేడుచర్లలోని పురపాలకసంఘ కార్యాలయంలో చేపట్టిన ఆన్‌లైన్ కార్య క్రమాన్ని సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రత్యేక అధికారి పి.శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని 15వ వార్డుల్లో స్వీకరించిన దరఖాస్తులను మున్సిపాల్టీ కార్యాలయంలో 12మంది కంప్యూటర్ ఆపరేటర్లను నియమించి ఆన్‌లైన్ చేపట్టారు. ఈ కార్య క్రమంలో నీలిగొండ వెంకటేశ్వర్లు, మేనేజర్ ఎ.అశోక్‌రెడ్డి, కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.


## ఆంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ రూరల్, జనవరి 9 ప్రభాతవార్త



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి కొలువై ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాతలు కొత్త నాగేశ్వరరావు, ఉమా కొల్లు, వీరయ్య, పద్మావతి, పోతుగంటి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు జుకూరి అంజయ్య, కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, నెలవారీ దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇరువురికి తీవ్రగాయాలు

మిర్యాలగూడ క్రైం, జనవరి 9 ప్రభాతవార్త

ద్విచక్రవాహనం అదుపు తప్పి ఫల్టీకొట్టడంతో ఇరువురు తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సమీపంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు మండలం బొక్కమంతులపహాడ్ గ్రామానికి చెందిన ఉప్పునూరి లింగమ్మ మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద పని ముగించుకొని కుమారుడు ఉప్పునూరి వెంకన్న ద్విచక్రవాహనంపై తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా శ్రీనివాస్‌నగర్ సమీపంలో ద్విచక్రవాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన కొందరు 108కి సమాచారం అందించడంతో వారిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారిలో వెంకన్న నాలుగు తెగిపోయి తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స కోసం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేని రూరల్ పోలీసులు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కిషన్‌నాయక్


మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త



దామరచర్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ధనావత్ కిషన్‌నాయక్‌ను నియమిస్తూ మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ మంగళవారం నియామకపత్రాన్ని అందజేశారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సమక్షంలో నియామకపత్రాన్ని అందజేశారు. దామరచర్ల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన కిషన్‌నాయక్ ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, వీర్లపాలెం సర్పంచ్ చల్లా అంజిరెడ్డి, మండల పార్టీ నాయకులు గాలం వెంకన్నయాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి నాగునాయక్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీర్ల ఐలయ్య

రాజాపేట ప్రభాతవార్త:



దళిత రత్న వార్డు గ్రహీత, ఐఎన్‌టియుసి 327 భోనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ మహేష్ జన్మదినం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆయన నివాసంలో శాలువాతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇంజ మహేష్ ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సగ్గు లక్ష్మణ్, బూడిద మధు, మంద భాను తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తాం

ఆలేరు (ప్రభాతవార్త):

మహిళా సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు పోతున్నాం అని, ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన వారికి అందించేందుకు దళారుల ప్రమేయం లేకుండా కృతనిశ్చయంతో పనిచేస్తున్నామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రం స్థానిక వైఎస్ఎన్ గార్డెన్ వివిధ గ్రామాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంలో ప్రజల మేలు కోరుతూ ప్రజాపాలన పేరుతో గతవారం రోజులుగా ప్రజల దగ్గరకు వచ్చి ప్రజల నుంచి అప్లికేషన్లు స్వీకరించామని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే ఆర్టీసీ బస్సులో ఉచితంగా మహిళలకు ప్రయాణం ప్రారంభించిందని, సంక్రాంతి పండుగ కానుకగా అన్ని బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే అవకాశం కూడా కల్పించిందని పేర్కొన్నారు. ముఖ్యంగా దళారుల ప్రేమయం లేకుండానే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుబాటులో తేవాలన్న సంకల్పం ప్రజా ప్రభుత్వం తీసుకున్నదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ ప్రణయ్, ఎంపీపీ గందమాల అశోక్, ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, కౌన్సిలర్లు గుత్తా శమంతకా రెడ్డి, సంగు భూపతి, మండల అధ్యక్షులు కంద్లాజ్ వెంకటేశ్వర్లు రాజు, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, పోరాళ్ల సతీష్, జైన్, కర్రే అజయ్, జహంగీర్, లోకేష్, అంగడి ఆంజనేయులు, ఎండీ బాబా తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్ల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆన్లైన్ నమోదు ప్రక్రియను తప్పులు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని, ఆపరేటర్లకు సూచించారు. ప్రజాపాలన సుమారు 12000 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ముంబాయిలో కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట (ప్రభాతవార్త):



మండల నమిల గ్రామానికి చెందిన గవ్వల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముంబాయిలో నూతన సంవత్సర కురుమ సంఘం క్యాలెండర్ను ఆవిష్కరించారు. మంగళవారం కురుమ సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీనివాసులు విలేకరులకు వివరాలు చెప్పారు. ఖార్ కార్మికుల అడ్డా(నాకా) వద్ద సభ్యులు అందరూ కలిసి ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాకా కార్మికులైన తెలంగాణ కార్మికులకు, కాంట్రాక్టర్లకు ఇట్టి నూతన సంవత్సరాల క్యాలెండర్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు పుప్పాల సత్తయ్య, జెట్ట కృష్ణ, కుందే చంద్రయ్య, జూకంటి రామచందర్, అధ్యక్షులు గవ్వల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఐల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి కేమిడి అనిల్, మెట్టె సిద్దులు, బొర్లెల్లి సిద్దులు, బంటు శ్రీనివాస్, కంచర్ల గణేష్, మల్ల వెంకటేశం, గాదరి మల్లేశం, పుప్పాల చిన్న సత్తయ్య, నోముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

ఆలేరు (ప్రభాతవార్త):



పాలకులకు, ప్రజలకు పత్రికలు మధ్యవర్తిత్వం వహిస్తాయని, పత్రిక విలేఖరులుగా సమాజ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ కుర్షీద్ పాషా అన్నారు. ఆలేరు ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా నూతన కార్యవర్గం ఎంపిక స్థానిక గెస్ట్ హౌస్లో మంగళవారం ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తిరునగరి శ్రీనివాస్(ఆంధ్రప్రభ), తోట మల్లయ్య(ఆంధ్రజ్యోతి), సామల సిద్దులు(ప్రజాపక్షం), అధ్యక్షులుగా మహమ్మద్ కుర్షీద్ పాషా(ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా మొరిగాడి మహేష్(నవ తెలంగాణ), కూళ్ల సిద్దులు(వార్త) ప్రధాన కార్యదర్శిగా కొరుటూరి ఉపేందర్(సాక్షి), కోశాధికారిగా సిరిగిరి స్వామి(ప్రజాపక్షం), సహాయ కార్యదర్శులుగా ఎలుగల కుమారస్వామి(నవ తెలంగాణ), పోతుగంటి సంపత్ కుమార్(సికె న్యూస్), కార్యవర్గ సభ్యులుగా పి.మాధవరెడ్డి, వంగరి శివకుమార్, దూడల సాగర్, చింతకింది వెంకటేష్, ఎండీ.జహంగీర్, మంగ వెంకటేష్, గంగధారి శ్రావణ్, చింతకింది కృష్ణ, సందెన శంకర్, మంచన మల్లేశం, ఎర్రోజు రాజు, జంపాల దశరథ, బోడ శ్రీకాంత్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మాతా శిశు సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

మోటకొండూర్ (ప్రభాతవార్త):



మాతా శిశు సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పరిపూర్ణాచారి అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డేలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో ఆశ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరోగ్య సలహాలు ఇస్తూ వారి సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేస్తూ మాతా శిశు సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు పుడితే భారమని, ముందస్తు లింగ నిర్ధారణ పరీక్షలు చేసి గర్భస్థ శిశువులను అబార్షన్లు చేయకుండా ఆశా కార్యకర్తలు నిఘా వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి మధుసూదన్ రెడ్డి, డిపిహెచ్ఎన్ఓ ఎస్తేర్ రాణి, వైద్యాధికారి డాక్టర్ విజయ్, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

## యువత చెడు మార్గంగా వెళ్లకుండా స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి ఉండాలి

### -ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):

యువత చెడు మార్గంగా వెళ్లకుండా స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి ఉండాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం బీసీ రిజర్వేషన్ సాధన సమతి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో స్నేహ మిత్ర మండలి పేరుతో రూపొందించిన నూతన సంవత్సర 2024 క్యాలెండర్ను శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఎంపీపీ తండ మంగమ్మ, జడ్పీటీసి నరేందర్ గుప్తా, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, బుంగ యాదయ్య, పల్లెపంగ నర్సింహ్మా, శ్రవణ్ తదతరులు పాల్గొన్నారు.

## గుండాల మండల విద్యార్థికి గోల్డ్ మెడల్

గుండాల (ప్రభాతవార్త):

మండలం వంగాల గ్రామ నివాసి చిప్పలపల్లి సింధు బీబీనగర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన జిల్లాస్థాయి డ్రాయింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన ఆమెను ఉద్దేశించి పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడలు చిత్రలేఖనంతో పాటు చదువులో రాణిస్తున్న గురుకుల పాఠశాల విద్యార్థిని గోల్ మెడల్ సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం గెలుపొందిన విద్యార్థిని సన్మానించి గోల్డ్ మెడల్ అందజేశారు. మారుమూల గ్రామం వంగాలకు చెందిన చిప్పలపల్లి మంజుల మల్లేశులు మాట్లాడుతూ.. అమ్మాయి అని భయపడకుండా చదువుకోవాలని, అమ్మాయి కోరిక మేరకు గురుకుల పాఠశాలలో చేర్పామని, చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని మేము కోరుకుంటున్నామని అన్నారు.

## గుండెపోటుతో రామ శ్రీనివాస్ మృతి

రాజాపేట (ప్రభాతవార్త):



అమ్మడి ఒడి, మోక్షారామం, పద్మశాలి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, టీఆర్పిఎసన వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామికవేత్త రమా శ్రీనివాస్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. హైదరాబాద్ ఆ స్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. వరంగల్ వాసి అయిన ఈయన రాజాపేట మ ండలంలో ఎనలేని సేవల ందిం చా రు. రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఎక్కల దేవి శోభారాణిని వివాహం చేసుకోవడంతో మామ సొంత మండలం కావడంతో ఆయన మండలంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరుకులు అందజేయడంతో పాటు దుప్పట్ల పంపిణీ చేశారు. పలు గ్రామపంచాయతీలకు చెత్త సేకరణకు తోపుడుబండ్లను అందించారు. స్మశాన వాటికలలో పూర్తి వసతులను ఏర్పాటు చేసి రామ శ్రీనివాస్ తన సహృదయాన్ని చాటుకున్నారు. శోభారాణి విద్యాబద్దులు నేర్చుకున్న రాజాపేట ఉన్నత పాఠశాలలో సమావేశం షెడ్డును రమా శ్రీనివాస్ శోభారాణి దంపతులు ఏర్పాటు చేశారు. తన భార్య శోభారాణి ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులందరికీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా భోజన వసతి రామ శ్రీనివాస్ ఏర్పాటు చేశారు. మొక్కల పెంపకం, ప్లాస్టిక్ వస్తువుల నివారణ, భవిష్యత్తు తరాలకు పారిశుద్ధ్య, కలుషితంలేని వాతావరణం అందించేందుకు రామా శ్రీనివాస్ నిరంతరం శ్రమించి ఎందరికో మార్గదర్శకులయ్యారు. పర్యావరణ పరిరక్షణ కోసం రామ శ్రీనివాస్ దశాబ్దాల కాలంగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించి లక్షల రూపాయలను వెచ్చించారు. నిరాడంబరం నిష్కల్మషం లేని రామ శ్రీనివాస్ ఆకస్మిక మృతి పట్ల వేలాదిమంది కన్నీటి పర్వంతమయ్యారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. రామ శ్రీనివాస్ ఆదర్శప్రాయుడని కొనియాడారు.

## ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

నేరేడుచర్లటౌన్ జనవరి 9 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీపథకం 2022-2023 సంవత్సరం చేపట్టిన పనులపై మంగళవారం మండలంలోని రోళ్లవారిగూడెం, బోడల్‌దిన్న, మేడారం, పులగంబండతండాలో సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం రికార్డులను పరిశీలించి చేపట్టిన పనులను తనిఖీ చేశారు. ఈ కార్య క్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు హుస్సేన్, మనోజ్, స్వాతి, సామాజిక తనిఖీ బృందం సభ్యులు రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు వేణుగోపాల్, సతీష్‌రెడ్డి, డీఆర్పీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక రవాణా

### రెండు ఇసుక లారీలు పట్టివేత, కేసు నమోదు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 9 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ప్రాంతంలో అనుమతి లేకుండా రెండు ఇసుక లారీలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ జి.రాములునాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవా రుజామున బ్లూ కోల్ట్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న సమయంలో ఏపి 39టిఎఫ్ 9429, ఏపి39టివి 9429 నెంబర్లు ఉన్న రెండు టిప్పర్ లారీలలో అనుమతి లేకుండా ఇసుక ఉండటంతో డ్రైవర్లు ఆకుల మురళి, గుడిపూడి నర్సింహారావులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ఇసుకను నందిగామ ప్రాంతంనుంచి తెచ్చి హుజూర్‌నగర్‌లో అధిక ధరకు అమ్మడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందన్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు


హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 9 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ ఆదివరాహ శ్రీలక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సు ప్రభాతసేవ, ఆరాధన, మంజరి ఉత్సవంలో భాగంగా గోదా అమ్మవారి ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకాలు, సేవాకాలం, 23వ పాశురపఠనం నిర్వహించారు. అలాగే దేవాలయంలో ఉన్న ఆంజనేయస్వామివారికి పంచామృత అభిషేకం, గంధసిందూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళం, పులిహోర, వడమాలతో కూడిన ప్రసాద నివేదనాలు నిర్వహించి పూలదండ అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు చేశారు. అలాగే ఆరగింపు, మంగళశాసనం, తీర్థప్రసాదాల వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఎంపి లక్ష్మణ్‌రావు, చైర్మన్ గందు సైదులు, అర్చకులు ముదుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ముదుంబై శ్రీకాంతాచార్యులు, వేదాంతం శ్రీచక్రధరాచార్యులు, చిమట సోమలింగం, గువ్వల నరేష్, గుర్రం వెంకన్న, సతీష్, మంచాల శ్రీధర్, శ్రావణ్‌కుమార్, వెంపటి శ్రీనివాసరావు, మీలా నాగరాజు, కందగట్ల అశోక్, పులిపాటి వెంకటేశ్వర్లు, చొక్కవరపు వెంకటేశ్వర్లు, వేదుల శ్రీనాథ్, నక్క అప్పయ్య, పత్తిపాక శ్రీనివాస్, సుధీర్‌కుమార్, రవికుమార్, పాశం రామరాజు, సోమ కోటేశ్వరరావు, ఉపేందర్, బొడ్డ నాగేశ్వరరావు, చిమట సోమలింగం, గుమ్మడి గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, రమేష్, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్‌దిన్నకు ఆర్టీసి బస్‌సౌకర్యం కల్పించాలని వినతి

నేరేడుచర్లటౌన్ జనవరి 9 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామానికి ఆర్టీసి బస్‌సౌకర్యం కల్పించాలని మిర్యాలగూడ డిపోమేనేజర్ బుల్లెద్దు పాల్‌కు ఆ గ్రామ మాజీసర్పంచ్ క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సుంకర క్రాంతికుమార్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. గతంలో మిర్యాలగూడ నుండి సూర్యాపేటవరకు, పెంచికల్‌దిన్న, కల్లూరు, ముకుందాపురం, దాచారం తదితర గ్రామాల ప్రయాణీకులకు ఉపయోగపడిన ఆర్టీసి బస్సును రద్దు చేయడంవల్ల గత కొన్ని సంవత్సరాలుగా బస్‌సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణీకుల సమస్యల పరిష్కారం కోసం ఆ గ్రామాలనుంచి నేరేడుచర్ల, మిర్యాలగూడ వస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడేలా ఆర్టీసీ ని పునరుద్ధరించాలని వినతిపత్రంలో కోరారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ

నేరేడుచర్లటౌన్ జనవరి 9 ప్రభాతవార్త



నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాలల్లోని 100మంది దివ్యాంగులకు స్థానిక మున్సిపాల్టీ కార్యాలయంలో ఉచిత బస్‌పాస్‌లు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 100మంది దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లను అందించడం సేవే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ డిపోమేనేజర్ బి.పాల్, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, మాజీ ఆర్‌సి సుందరి నాగయ్య, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షులు పి.శ్రీరామ్‌రెడ్డి, సుంకరిక్రాంతికుమార్, కార్యదర్శి జిలకర రామస్వామి, ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, కర్రి సూర్యనారాయణరెడ్డి, క్లబ్ సభ్యులు వల్లంశెట్ల రమేష్‌బాబు, జి.రంగారెడ్డి, ఎం.సైదులు, కందగట్ల మాతంగి సోమయ్య, చెన్ను వెంగల్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్‌దిన్నలో అయోధ్య అక్షింతలు పంపిణీ

నేరేడుచర్లటౌన్ జనవరి 9 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో మంగళవారం జైశ్రీరామ్ నినాదాలతో అయోధ్య అక్షింతలు పంపిణీ చేశారు. కోలాట ప్రదర్శనలు,మంగళ వాయిద్యాలతో జై శ్రీరామ్ నినాదాలతో ఊరేగింపుగా వెళ్లి ఇంటింటా అయోధ్య అక్షింతలు పంపిణీ చేశారు. అక్షింతలతోపాటు అయోధ్య ఆలయ చిత్రపటం పంపిణీ చేశారు.దీంతో గ్రామం మొత్తం శ్రీరామనామంతో మార్మోగింది.




## వైభవంగా అష్టదళ పాదపద్మారాధన

మేళ్లచెరువు జనవరి 9 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవ కార్య క్రమాల్లో భాగంగా అష్టదళ పాదపద్మారాధన, అభిషేకములు, అష్టోత్తర శతనామార్చనలు, 26వభాగం తిరుప్పావైపాశురపఠనములు, ప్రవచనములు, దైవనామస్మరణ, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలోసుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

మేళ్లచెరువు జనవరి 9 ప్రభాతవార్త



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమాచాలీసాపారాయణములు, సింధూరంతోఅలంకరణ, తమలపాకులతో అష్టోత్తరశతనామార్చనలు, పంచామృత అభిషేకములు, సప్తహారతులు, అన్నప్రసాదవితరణ, భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టిరాజుకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరంను ఉపయోగించుకోవాలి

మేళ్లచెరువు జనవరి 9 ప్రభాతవార్త

స్థానిక విశ్రాంత ఉద్యోగులసంఘ భవనంలో ఈనెల 10వ తేదీ బుధవారం శరత్ కంటివైద్యశాలవారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని, ఉచితపరీక్షలు, ఉచిత కళ్లజోళ్లు అందజేస్తామని, కంటి సమస్యలు ఉన్నవారంతా ఉపయోగించుకోవాలని నిర్వాహకులు పోలం శ్రీనివాస్ మంగళవారం తెలిపారు.

# వైభవంగా కన్నులపండువగా సీతారామచంద్రస్వామి శోభాయాత్ర

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 9 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని వేణుగోపాల సీతారామచ ంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్స వాలలో భాగంగా శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులే బోయిలుగా దివిటీల వెలుగుల్లో తెల్లవారుజామున మహిళ భక్తుల మంగళహారతులతో సన్నాయి మేళతాళాలతో హంస, గజ, అశ్వ, గరుడ, కల్పవృక్ష, పెరుమాళ వాహనాలపై ఉత ్సవమూర్తులను దేవాలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. ఈ సందర్భంగా 108 దివిటీల వెలుగులతో మహిళలు హారతులు, కోలాటభజనలతో వైభవ యాత్ర స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ఉత్స వమూర్తులకు వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అత్యంత కన్నులపండుగతోపాటు కమనీయంగా నిర్వహించారు. ముఖ్యంగా శోభాయాత్రలో స్థానిక భక్తులంతా సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్స వాలలో పాల్గొన్నారు. స్థానాచార్యులు ఉత్స వమూర్తులకు ప్రత్యేక పూజలు, మంత్రపుష్ప నీరాజనాలు, కళ్యాణ మహోత్స వ కార్యక్రమాలను కళ్లకు కట్టినట్లు భక్తులకు వినిపించారు. స్థానాచార్యులు, అర ్చకులు అన్నమయ్య భక్త భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంప్రదాయపాటలు, భజన కీర్తనలు భక్తులను అలరించాయి. ఈ కార ్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, ఎంపి. లక్ష్మణ్‌రావు, చలపతిరావు, శ్రీనివాస్, రమేష్, పొలిశెట్టి నరసింహారావు, గల్లా వెంకటేశ్వర్లు, జక్కుల శంభయ్య, రామిశెట్టి రాము, ఎంపిపి గూడెపు శ్రీనివా స్, కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, పట్టణ ప్రముఖులు గుండా రమేష్, గొట్టె



రామయ్య, నర్సి ంగ్ వెంకటేశ్వర్లు, తండు సైదారత్నం, పశ్య శ్రీనివాసరెడ్డి, కోట సూర్యప్రకాశరావు, కామిశెట్టి నందయ్య, కిరణ్‌కుమార్, తమ్మన సుజాత, ఆకుల రాము, ధూళిపాల శ్రీనివాస్, దుగ్గి ఉషశ్రీ, నక్క నరేష్‌గౌడ్, భిక్షం , స్థానాచార్య లు ముడుంబై రామకృష్ణమాచార్యులు, జగన్నాధాచార్యులు, ఎంవిఎస్. చార్యులు, ఎంవిఎన్. ప్రసాద్, అర ్చకులు నరగిరినాధుని రాఘవాచార్యులు, నర్సి ంహాచార్య లు, రంగభట్టరాచార్యులు, భాస్కరాచార్యులు, దామోదరాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ముగిసిన వాహనాల వేలంపాట

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 9 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ఎక్సై ్జ్ కార్యాలయంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను జిల్లా ఎక్సైజ్ అధికారి కె. అనిత ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంలో 42 వాహనాలకు వేలంవేయగా రూ. 11 లక్షల 48వేలు వేలం ద్వారా రాగా ఇందులో అదనంగా జిఎస్‌టి రూపేణా రూ. 2లక్షల 6వేల 640లు రాగా మొత్తం రూ. 13లక్షల 54వేల 640లు ఆదాయం వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి కె. అనిత తెలిపారు. వేలంలో వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు జమచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సై ్జ్ సిఐ నాగార్జునరెడ్డి, డిటిఎఫ్ సిఐ తిరుపతిరెడ్డి, ఎస్ఐలు దివ్య, వెంకన్న, పవన్‌కుమార్, ఎక్సైజ్ సిబ ్బంది సుమారు 150మంది పాల్గొన్నారు.

# కోలాట మహిళలను అభినందించిన ఎంపిపి

*కొండమల్లేపల్లి 09 ప్రభాతవార్త*



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర కాలనీకి చెందిన మహిళలు నూతనంగా 45 రోజుల కోలాట విద్యను అభ్యసించి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి మహిళల యొక్క కోలాట ప్రదర్శనను తిలకించి వారిని అభినందించారు. అనంతరం ప్రజాప్రతినిధులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు బొడిగె సాంబశివగౌడ్, ఉప సర్పంచ్ గంధం సురేష్, వార్డు మెంబర్ బొడిగె లక్ష్మి శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

*శాలిగౌరారం 09 ప్రభాతవార్త*



నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని టి. కాంగ్రెస్ నాయకులు వేముల గోపినాథ్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన పట్టబ ్రదులు ఫారం-18 ద్వారా దం ్ఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 6వ తేది వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ ఓటర్ ఐడి కార్డు పాస్ ఫోటోతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి ఆ ఫామ్‌పై గెజిటెడ్ అధికారులతో అటస్టడ్ చేయించి తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఉద్యోగులు నిరుద్యోగుల పక్షాన పని చేసే నిజాయితి గల వ్యక్తిని ఎన్నుకోవాలని పట్టభద్రులను కోరారు. పట్టభద్రులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకోని త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

# మనిమద్దె జడ్పీ స్కూల్ విద్యార్థులకు తానా ప్రశంసా పత్రాలు

*శాలిగౌరారం 09 ప్రభాతవార్త*



నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం మనిమద్దె జడ్పి స్కూల్ విద్యార్థులు ఉత్తర అమెరికా (తానా) ప్రశంసా పత్రాలు సాధించారు. డిసెంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా పది లక్షల మందితో డా. చిరుగుమళ్ల శ్రీనివాస్ రచించిన అమ్మనాన్న గురువు శతకాలపై విద్యార్థులు పద్యార్చన చేశారు. అందులో భాగంగా మనిమద్దె జడ్పి స్కూల్‌లో తెలుగు పండిట్ మారోజు వెంకటచారి ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులు పద్యార్చన చేశారు. తానా ప్రశంసా పత్రాలను పాఠశాల ఎస్ఎంసి చైర్మెన్ భాషబోయిన వెంకటమ్మ, హెచ్ఎం వెంకటరమణరెడ్డి పద్యార్చన సమన్వయ కర్త మారోజు వెంకటచారిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు, వెంకటరెడ్డి, సైదయ్య, కవిత పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు గురుస్వామి అన్నదానం

*కొండమల్లేపల్లి 09 ప్రభాతవార్త*



అయ్యప్ప మాలధారణ ధరించిన అయ్యప్ప స్వాములకు మంగళవారం శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో మధ్యాహ్నం అయ్యప్ప గురుస్వాములకు చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి గురుస్వామి, చేరుపల్లి గోపి స్వాములు అన్నదానం చేశారు. అనంతరం అన్నదానం చేసిన ఆ స్వాములను అయ్యప్ప స్వాములు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొడిగె శంకర్‌గౌడ్ స్వామి, భూతరాజు సత్తయ్య స్వామి, ఐడియా రాజు స్వామి, కుంభం యాదగిరిగౌడ్ తదితర స్వాములు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

*నాగారం 09 ప్రభాతవార్త*



క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని స్థానిక ఎస్ఐ సైదులుగౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తుంగతునిర్తి నియోజకవర్గస్థాయి క్రికెట్, వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ధృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరాల సరిత యాదగిరి, కూరం వెంకన్న, అంబేద్కర్ యువజన సభ్యులు, క్రీడల నిర్వాహకులు యల బాబు, వంగూరి సందీప్, బూడిద గణేష్, గట్టమళ్ల సుధాకర్, ఎల్లి అనిల్, ఉదయ్‌కిరణ్, బొట్టు మహేష్, వంగూరి సురేష్, బొట్టు సురేష్, పేరాల గోపి, వెంకన్న, మహేష్, కాశీం, సురేష్, నరేష్, మధు, రాజేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో జరిగే జిల్లాస్థాయి క్రీడలను విజయవంతం చేయాలి

*శాలిగౌరారం 09 ప్రభాతవార్త*



భువనగిరి పట్టణంలో ఈ నెల 12,13,14న తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మాతృమూర్తి జిట్టా రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించనున్న జిల్లాస్థాయి క్రీడలను, సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని జిల్లా యువజన సంఘాల సమితి ప్రతినిధి గుండ్లపెల్లి బంగారయ్య కోరారు. మంగళవారం శాలిగౌరారంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గ్రామీణ క్రీడలు, సంక్రాంతి సంబరాల పోస్టర్‌ను బంగారయ్య ఆవిష్కరించారు. ఈ క్రీడలు సంబరాలు భువనగిరిలోని సిఎస్ఎన్ఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంల శంకరయ్య, సంఘం జగదీష్, మేడి మహేష్, తాటిపాముల వెంకన్న, జావిద్, గుండ్లపెల్లి శాంతిస్వరూప్ పాల్గొన్నారు.

నర్సంపేట డివిజన్లోని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో

# విద్యను అందించేందుకు కృషి చేస్తా

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట, జనవరి 9 ప్రభాతవార్త**

ఏబిఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నర్సంపేట డివిజన్లోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకులాల లో గత 5 నెలల నుండి పెండింగ్లో ఉన్న మెస్ చార్జీలు,మరియు డివిజన్లోని గురుకులాల పాఠశాలలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, డివైఎఫ్ఐ గడ్డమీది బాలకృష్ణ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్దు తీసుకువెళ్లగా విద్యారంగ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సానుకూలంగా స్పందించి నర్సంపేట డివిజన్ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు నాణ్యతమైన విద్యతోపాటు, రుచికరమైన భోజనం, విద్యార్థి సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు ఏర్పాటు, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు



**నల్లబెల్లి, జనవరి 9, ప్రభాతవార్త**

ఇటీవల గెలుపొందిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని నల్లబెల్లి మండల పాత్రికేయులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు మొక్కను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం నల్లబెల్లి ప్రెస్క్లబ్ అధ్యక్షుడు మిట్టగడపల సాంబయ్య, కార్యదర్శి నల్ల రమేష్గౌడ్ దొంతికి పూలకుండిని అందించారు. వీరి వెంట స్థానిక పాత్రికేయులు చిర్ర రమేష్, ముత్యాల రాజేందర్, తూముల శ్రీనివాస్, పెరుమాండ్ల రాజ్కుమార్, మొగిళి కుమారస్వామి, రామిని నాగరాజు, భిక్షపతి తదితరులు ఉన్నారు.

# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఇల్లు..

**-బాధిత కుటుంబానికి 50కేజీల బియ్యం పంపిణీ**



**చిట్యాల, జనవరి 9, ప్రభాతవార్త**

మండలంలోని నైన్పాక గ్రామానికి చెందిన ఈర్ల అక్కమ్మ ఇల్లు ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. గ్రామానికి చెందిన అక్కమ్మ దంపతులు ఇంట్లో నివసిస్తుండగా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి ఇల్లు పూర్తిగా దగ్ధమైందని గ్రామస్తులు తెలిపారు. ఇంటి సమీపంలో ఉన్న పాడి గేదెలు సైతం ప్రమాదానికి గురై గాయపడినట్లు చెప్పారు. ఈసంఘటనలో రూ.40వేల నగదుతో పాటు రూ.1.20లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితురాలు తెలిపారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్, సర్పంచ్ భర్త ఐలయ్యలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యాన్ని, నిత్యావసర సరుకులను అందజేశారు.

# వార్త క్యాలెండర్ అవిష్కరణ





**వెంకటాపురం(నూగూరు), జనవరి09,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక పోలిస్స్టేషన్లోని సిఐ కార్యాలయంలో వార్త నూతన సంవత్సర క్యాలెండర్ను సిఐ బండారి కుమార్ మంగళవారం నాడు అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి కథనాలతో పాటు సమాజంలో జరిగే విషయాలను పాఠకులకి అందిస్తు మంచి గుర్తింపు తెచ్చుకుంది అని సమాజంలో జరిగే అక్రమాలు వెలికితీయడంతోపాటు నిజాలను ఖచ్చితత్వంతో రాసే పాత్రికేయులు పత్రికారంగంలో ఉంటేనే పత్రికలు మనుగడలో ఉం టాయి అని సమాజంలో జరిగే అసమానతలు,రుగ్మతలను రూపుమాపే విధంగా పాత్రికేయ మిత్రులు వార్తలు రాయాలని ఆయన అకాంక్షించారు. ఈ అవిష్కరణ కార్యక్రమంలో ఎస్సైలు రేఖ అశోక్,కోప్పుల తిరుపతిరావు,వార్త ఆర్సి ఇంచార్జీ షేక్ దావూద్,మండల రిపోర్టర్ జి.వికాస్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

**దుగ్గొండి, జనవరి 9, ప్రభాతవార్త**




విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని రోటరి క్లబ్ గవర్నర్ శంకర్రెడ్డి అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక పాఠశాల సోమవారం రోటరి క్లబ్ వారి సౌజన్యంతో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యం ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. రోటరి క్లబ్ నిరుపేదలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ కోటేశ్వర్రావు, రోటరి క్లబ్ మెంబర్ పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్రెడ్డి, ఉపాధ్యాయులు సతీష్కుమార్, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీ మృతి పట్ల విచారం

**చెన్నారావుపేట, జనవరి 9, ప్రభాతవార్త**



తాపీ మేస్త్రి అకాల మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు విచారణ వ్యక్తం చేశారు. మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి ములక తిరుపతి సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అకాల మృతి పట్ల విచారణ వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, మాజీ ఉప సర్పంచ్ కరుణాకర్, పోలిపల్లి భిక్షపతి, కట్టురి భార్గవ్, బొల్లం శ్రీను, రాజు, గాండ్ల రాజేందర్, కొరివి శివ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్బాల్కు చాంపియన్షిప్ పోటీలకు మల్లంపల్లి విద్యార్థి ఎంపిక

**దుగ్గొండి, జనవరి 9, ప్రభాతవార్త**



మండలంలోని మల్లంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని అనుముల కీర్తన జాతీయ స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ తెలిపారు. ఈ సందర్భంగా పీఈటీ వీరగోని స్వప్న మాట్లాడుతూ ఇటీవల నిర్మల్లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చారు. ఈ నెల 10 నుండి 15 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోనే జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కీర్తనకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఇన్నర్ విల్క్లబ్ విజేత వరంగల్ ప్రెసిడెంట్ కే.విజయపాల్, వి.అరుణ, లలిత రూపాయలు 4వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మక్క రమేష్, పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, రఘునాథం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రైస్ గడువులోగా అందించాలి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఖరీఫ్ 2022-23 సీఎంఆర్ రైస్ గడువు లోగా అందించాలని మిల్లర్లకు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. మంగళవారం సంబంధిత అధికారులు, మిల్లర్లతో ఖరీఫ్ 2022 సీఎంఆర్ రైస్‌పై అదనపు కలెక్టర్ ఎ. వెంకట్‌రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లరుల సీఎంఆర్ రైస్ అందించడంలో అలసత్వం చేయవద్దని ఈ నెల 30 వరకు ఇచ్చిన గడువులోగా పెండింగ్ సీఎంఆర్ రైస్ ఎఫ్‌సిఐకు అందించాలని సూచించారు. జిల్లాలో మిల్లులకు సంబందించి సూర్యాపేటలో ఒకటి, కోదాడ 3 నేరేడుచర్ల 2, తిరుమలగిరి 2లలో ఎక్కువగా సీఎంఆర్ రైస్ పెండింగ్ ఉందని, ఆ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఖరీఫ్ 2022-23 సంవత్సరానికి సంబంధించి మిల్లర్లకు 210261.654 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ అందించగా అందులో ఇప్పటి వరకు 163341.070 మెట్రిక్ టన్నుల రైస్ అందించడం జరిగిందని మిగతా 41920.584 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ ఈ నెల 30లోపు అందించాలని లేని యెడల సంబంధిత మిల్లర్లపై కఠినంగా వ్యవహరిస్తామని




అన్నారు. తదుపరి సీఎంఆర్ పెండింగ్ మిల్లుల వారీగా అదనపు కలెక్టర్‌తో సమీక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి మిల్లర్లు ప్రత్యేక దృష్టిసారించి గడువులోగా అందించాలని అలాగే సంబంధిత అధికారులు మిల్లులను తనిఖీలు చేపట్టి సీఎంఆర్ రైస్‌పై నివేదికలు అందించాలని సూచించారు.

# ప్రభుత్వ దావఖానలో ప్రసవాలు పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**అడ్డగూడూరు ప్రభాతవార్త:** ప్రభుత్వ దావఖానాలో ప్రసవాలు పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే అన్నారు. మంగళవారం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల స్టాకు వివరాలు, రికార్డులను పరిశీలించారు. వైద్య సేవలను, మాతాశిశు ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను మరింతగా మెరుగుపరచుకోవాలని, ఓపీల సంఖ్య, ఆసుపత్రులలో డెలివరీలు పెరిగేలా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రసవం తర్వాత మహిళా ఇంటికి వెళ్లి తల్లి బిడ్డల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ పేషెంట్లకు ప్రతి నెలా సకాలంలో మందులు అందించాలని అన్నారు. అంతకు కలెక్టర్ ముందు మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో పాఠాలను చదివించారు. విద్యార్థులు ఇంటి వద్ద హోమ్ వర్క్ పూర్తి చేసుకొని చక్కగా చదువుకోవాలని, బాగా చదివి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎంపీఓ ప్రేమలత, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, రహిమున్నీసా తదితరులు ఉన్నారు.





# కళ్యాణి లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




**మోటకొండూర్ ప్రభాతవార్త:** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి మంచి పథకాలను కొనసాగిస్తాం అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం, మండలంలోని వివిధ గ్రామాలలోని 31 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బీర్ల ఐలయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మీ, షాద్ ముబారక్ పథకాలు ఒక లక్ష్యంతో ముడిపడినవని, బాల్యవివాహాలను నిరోధించడానికి కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ వంటి పథకాలు బాగా తోడ్పడతాయని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు పెళ్లి చేసే ఆనవాయితీ కనుమరుగైందని అన్నారు. బాలికల ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు ఈ పథకాలు ఎంతో దోహదపడాయని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ కూడా కళ్యాణ లక్ష్మీ, షాద్ ముబారక్ వంటి పథకాల హామీలను నెరవేరుస్తుందని అన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలు మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు అమలు చేశామని, త్వరలో మిగిలిన పథకాలు కూడా అమలు చేస్తామని అన్నారు. అతి త్వరలో మోటకొండూర్ మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మాణం చేసి సొంత భవనాల్లో పాలన కొనసాగేలా చేస్తామన్నారు. అదేవిధంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 55 కోట్లతో వంగపల్లి నుండి క్రప్రాయపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, తహసిల్దార్ శాంతి లాల్, మండల పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి, స్థానిక సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత, మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ కొంత మోహన్ రెడ్డి, పచ్చిమట్ల మదర్ గౌడ్, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, నెమ్మని సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి, పైళ్ల విట్టల్ రెడ్డి, భూమండ్ల నరేందర్, బోయిని ర్యూన్స్, డిటి సురేష్, ఆర్ఐ నరేష్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# కన్న పిల్లలకు కూడా సమయం ఇవ్వకుండా ప్రజలతో ఉన్నా

**ఏ పార్టీ కార్యకర్తలతో కక్ష సాధింపు చర్యలు చేయలే**

**కేసీఆర్‌తో పనిచేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిచుకుందాం**

**మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి**

**వంగపల్లిలో బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం**

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో శ్రీ లక్ష్మీనర్సింహ్మ స్వామి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం ప్రజల్లో ఉంటూ కన్నపిల్లలకు కూడా సమయం ఇవ్వకుండా నియోజకవర్గ ప్రజలే మా పిల్లలు అనుకొని నిజాయితీగా పనిచేశామని, ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి ఊరిలో కార్యకర్తలతో స్నేహపూరితమైన సంబంధాలు ఉన్న వ్యక్తిని నేను అని అన్నారు. ఏ పార్టీ కార్యకర్తలతో కక్ష సాధింపు చర్యలు చేయలేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో ఓడిపోవడం బాధాకరం, ఈ పది సంవత్సరాలలో ఎంతో మందికి పార్టీ పరంగా పదవులు పరంగా న్యాయం చేశామని, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అధిష్ఠానం ఎవరిని ప్రకటించినా కేసీఆర్‌తో పని చేసి గెలిపించుకోవాలని, మండలాల వారీగా గ్రామాల వారీగా సమీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ శాతం సీట్లను గెలవాల్సిన అవసరం ఉంది



అన్నారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడానికే దరఖాస్తులు అంటూ కాలయాపనచేసే ప్రయత్నం చేస్తుందని, అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి సహకరించిన నియోజకవర్గం ప్రజలకు, కార్యకర్తలకు, ముఖ్య నాయకులుందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మాట్లాడుతూ.. గెలిచినా, ఓడినా ప్రజల వెంట తెలంగాణ రాష్ట్రం సాధనే ఏకైక లక్ష్యంగా పని చేసిన కేసీఆర్ ప్రసంగాలకు ప్రభావితమైన నేను రాజకీయాల్లో రావడం జరిగిందని, ఎంపీపీగా, సర్పంచ్‌గా, ప్రభుత్వ విప్ పార్టీ అవకాశం ఇచ్చినది అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంత కసిగా పని చేశామో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కోసం రానున్న ఎన్నికలలో అదే కసితో పని చేయాలని సూచించారు. నమ్ముకున్న కార్యకర్తలకు అందుబాటులో ఉంటూనే ఉంటా అన్నారు. నాయకుల మధ్య విభేదాలున్నా, గ్రూప్ రాజకీయాలున్నా అవన్నీ వదిలి పని చేస్తేనే మనకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కేసీఆర్ ఏ పథకం ఇచ్చినా పారదర్శకంగా ప్రజలకు అందించారు తప్ప ఎక్కడా అవినీతి లేకుండ అందించారు అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీ కూడా ఇంతవరకూ నెరవేరలేదని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలంటే 5 సంవత్సరాలు అయిన సాధ్యం కాదని అన్నారు. మనం అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, నెల రోజుల్లోనే ప్రభుత్వంపై అనేక విమర్శలు వస్తున్నాయని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని, వాళ్లకు ప్రతి అవసరానికి చేదోడుగా ఉండాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు.

